ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమీకరించే అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముంగిటకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం



తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

- నాంపల్లి పార్టీ కార్యాలయంలో అన్ని సెల్స్ సమావేశం
- రాబోయే పార్టీ కార్యక్రమాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం
- ప్రధాని మోదీ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాలని సూచన
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపు



MONDAY 16TH NOVEMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 239 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 16 నవంబర్ , 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :239 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJ-GIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

కాంగ్రెస్, బీజేపీ నేతల తీరు తెలంగాణ ఆత్మగౌరవానికి భంగం: కేటీఆర్

- జాతీయ పార్టీల నాయకులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ విమర్శలు
- గాంధీ కుటుంబం వద్ద సీఎం రేవంత్ వ్యవహారశైలిపై వ్యాఖ్యలు
- అమిత్ షా పర్యటన సందర్భంగా బీజేపీ నేతల తీరుపై ఆక్షేపణ
- ప్రజలు ఇచ్చిన పదవుల గౌరవాన్ని కాపాడాలని హితవు

హైదరాబాద్, నవంబర్ 15 అక్షరం న్యూస్.

తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నాయకుల వ్యవహారశైలిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఆయా పార్టీల్లో కీలక పదవుల్లో ఉన్న నాయకులు తమ హోదాకు తగిన హుందాతనం, గౌరవాన్ని పాటించడం లేదని ఆరోపించారు. ప్రజలు ఇచ్చిన పదవుల గౌరవాన్ని దిగజార్చేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జాతీయ పార్టీల నాయకుల ముందు రాష్ట్రానికి చెందిన నేతలు వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతింటోందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారశైలిని ప్రస్తావిస్తూ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. గాంధీ కుటుంబానికి బాడీగార్డుల్లా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

వివరాలు 2లో



పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు కల్పించండి

- ప్రధాని మోదీకి సీఎం రేవంత్ విజ్ఞప్తి
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు మహారాష్ట్ర సహకారం అందించాలని కోరిన ముఖ్యమంత్రి
- పాలమూరు, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు అనుమతులపై ప్రస్తావన
- రాష్ట్రానికి అదనంగా రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి
- ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు రావాలని ప్రధాని మోదీకి ఆహ్వానం



కేసీఆర్‌తో ఆదిలాబాద్ యువనేత భార్గవ్ దేశ్‌పాండే భేటీ



బీఆర్ఎస్‌లో ఇటీవల చేరిన ఆదిలాబాద్‌కు చెందిన యువనేత భార్గవ్ దేశ్‌పాండే ఎర్రవల్లిలోని నివాసంలో పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై పోరాటానికి సిద్ధం కావాలని ఈ సందర్భంగా భార్గవ్ దేశ్‌పాండేకు కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నష్టం జరుగుతోందని పేర్కొంటూ, ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తాలని సూచించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని కేసీఆర్ ఆకాంక్షించారు. యువత ముందుండి అభివృద్ధి దిశగా తెలంగాణను నడిపించాలని పేర్కొన్నారు.

తెలంగాణలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026కు లోగో, మస్కట్ ఆవిష్కరణ

- డిసెంబర్ 11 నుంచి 22 వరకు పోటీలు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ చేతుల మీదుగా ఆవిష్కరణ
- 27 క్రీడాంశాల్లో 7 వేల మందికి పైగా క్రీడాకారులు
- మూడేళ్లలో క్రీడా బడ్జెట్ రూ.113 కోట్ల నుంచి రూ.465 కోట్లకు పెంపు



మంత్రి పొంగులేటికి వేలాది బైకులతో కాంగ్రెస్ శ్రేణుల ర్యాలీ

- గొల్లగూడెం నుంచి ఖమ్మం వరకు భారీ బైక్ ర్యాలీ
- జై కాంగ్రెస్.. జై ఇందిరమ్మ ఇళ్ల శీనన్న నినాదాలతో హోరెత్తిన రహదారులు
- ఏదులాపురంలో 968 మందికి చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ
- అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి పొంగులేటి



గ్రామీణ ఆర్థికాభివృద్ధికి పశుసంపద పరిరక్షణ కీలకం

గవర్నర్ శివప్రతాప్ శుక్లా

- గోవుల సంరక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలి
- సహజ వ్యవసాయానికి పశుసంపద తోడ్పాటు
- సంప్రదాయ పరిజ్ఞానానికి ఆధునిక సాంకేతికత జోడించాలి
- ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు అందజేత

హైదరాబాద్, నవంబర్ 15 అక్షరం న్యూస్.

గోవుల సంరక్షణ అనేది కేవలం మతపరమైన అంశం మాత్రమే కాదని, అది సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సమష్టి బాధ్యత అని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. హైదరాబాద్‌లోని సర్దార్ పటేల్ ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి గో విజ్ఞాన పరీక్ష--2026 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేయడంలో పశుసంపద కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. పశువుల సంరక్షణ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని వివరించారు. వ్యవసాయ రంగంలో పశువుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని గవర్నర్ తెలిపారు. సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతో పాటు సేంద్రియ సాగు పద్ధతుల అభివృద్ధికి పశుసంపద దోహదపడుతుందని చెప్పారు.

వివరాలు 2లో



నిరుద్యోగ యువతకు కరెంట్ అఫైర్స్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన కేటీఆర్

- పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు తోడ్పాటు
- నాణ్యమైన అధ్యయన సామగ్రి అవసరమన్న కేటీఆర్
- రాకేశ్‌రెడ్డి కృషిని అభినందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- యువత లక్ష్య సాధనకు అండగా నిలుస్తామని వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 15 అక్షరం న్యూస్.

ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా రూపొందించిన కరెంట్ అఫైర్స్ స్టడీ మెటీరియల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలను లక్ష్యంగా చేసుకుని ఈ అధ్యయన సామగ్రిని రూపొందించారు.

వివరాలు 2లో



పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు కల్పించండి

మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ, నవంబర్ 15అక్షరం న్యూస్.

తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు మంజూరు చేయడంతో పాటు అంతర్రాష్ట్ర సమస్యల పరిష్కారానికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. ఢిల్లీలోని ప్రధానమంత్రి అధికారిక నివాసంలో ఆదివారం ఆయనతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేశామని, భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపులను కూడా త్వరితగతిన చేపడుతున్నామని వివరించారు. సమావేశంలో కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును +152 మీటర్ల ఎత్తులో నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ముఖ్యమంత్రి ప్రధానిని కోరారు. ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో జరిగిన సమావేశం వివరాలను ఆయనకు తెలియజేశారు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు అవసరమైన పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన, గిరిజన ప్రాంతాలకు గ్రావిటీ ద్వారా సాగునీరు, తాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని వివరించారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సీతమ్మ సాగర్

మొదటిపేజీ తరువాయి

బహుళార్థసాధక ప్రాజెక్టు, డిండి ఎత్తిపోతల పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఖర్చు చేసినప్పటికీ పర్యావరణ, ఇతర చట్టబద్ధమైన అనుమతులు పెండింగ్‌లో ఉండటంతో ఆశించిన ప్రయోజనాలు అందడం లేదని తెలిపారు. పర్యావరణ అనుమతుల విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన సానుకూల తీర్పు నేపథ్యంలో మిగిలిన అనుమతులను ఆలస్యం చేయకుండా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో 70 నుంచి 90 శాతం వరకు పనులు పూర్తయిన ప్రాజెక్టులను వేగంగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు మూలధన పెట్టుబడుల కోసం రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం పథకం కింద అదనంగా రూ.5 వేల కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే నిధులు విడుదల చేస్తే కొత్త ఆయకట్టుతో పాటు ఇప్పటికే స్థిరీకరించిన ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు వీలవుతుందని వివరించారు. దీనివల్ల రైతుల ఆదాయం, గ్రామీణ ఉపాధి అవకాశాలు, ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుతాయని తెలిపారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కింద సమ్మక్క సాగర్-సీతారామ ఎత్తిపోతల పథకానికి రూ.5,183 కోట్లు, మోడికుంట వాగుకు రూ.392 కోట్లు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.171 కోట్లు, చనాకా-కొరాటా బ్యారేజీకి రూ.103 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను ఇప్పటికే కేంద్ర జల సంఘానికి సమర్పించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు కారణంగా ఛత్తీస్‌గఢ్‌లో ముంపునకు గురయ్యే భూములు, గ్రామాల వివరాలను గుర్తించేందుకు పూర్తిస్థాయి నీటిమట్టం, వెనుకజలాల స్థాయిని పరిగణనలోకి తీసుకుని సమగ్ర సర్వే నిర్వహించినట్లు వివరించారు. ఇందుకోసం రూ.9.88 కోట్లు చెల్లించినట్లు ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఛత్తీస్‌గఢ్‌లో ముంపునకు గురయ్యే భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని, ఆ రాష్ట్రం నుంచి నిరభ్యంతర పత్రం త్వరగా జారీ అయ్యేలా సహకరించాలని కోరారు. అంతర్రాష్ట్ర సమన్వయంతో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అడ్డంకులను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 ప్రారంభ, ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందజేయడంతో పాటు పోటీల అధికారిక లోగో, మస్కట్‌ల గురించి వివరించారు. ఈ పోటీలు భవిష్యత్తులో ఆసియా క్రీడలు, ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు ప్రాతినిధ్యం వహించే యువ క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. 2002లో జాతీయ క్రీడలు, 2007లో ప్రపంచ మిలిటరీ క్రీడలను విజయవంతంగా నిర్వహించిన అనుభవం తెలంగాణకు ఉందని, మరోసారి జాతీయ స్థాయి క్రీడా వేడుకలకు ఆతిథ్యం ఇచ్చేందుకు రాష్ట్రం సిద్ధంగా ఉందని వివరించారు.

కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్, నవంబర్ 15

అక్షరం న్యూస్.

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన విజయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ అన్ని సెల్స్ సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన పార్టీ కార్యక్రమాలు, ప్రజల్లోకి వెళ్లాల్సిన అంశాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు చేరువ కావాలని సూచించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని రామచందర్‌రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి చర్యల సమాచారాన్ని కేవలం సమావేశాలకే పరిమితం చేయకుండా ప్రతి ఇంటికీ చేరవేయాలని సూచించారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని రామచందర్‌రావు విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజలకు చేసిన వాగ్దానాలు, వాటి అమలులో జరుగుతున్న జాప్యం, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బీజేపీ ఆరోపిస్తున్న అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.రాబోయే పార్టీ కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని రాష్ట్ర అధ్యక్షుడు సూచించారు. ప్రతి సెల్ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విజయాలను ప్రచారం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలుపై ప్రజల తరఫున ప్రశ్నించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌రావు, అన్ని సెల్స్ సమన్వయకర్త అమర్‌నాథ్ సారంగుల, వివిధ విభాగాలకు చెందిన నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. రాబోయే కార్యక్రమాల నిర్వహణ, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలపై సమావేశంలో చర్చించారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని నాయకులు నిర్ణయించారు.

నిరుద్యోగ యువతకు కరెంట్ అఫైర్స్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 15 అక్షరం న్యూస్.

ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా రూపొందించిన కరెంట్ అఫైర్స్ స్టడీ మెటీరియల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలను లక్ష్యంగా చేసుకుని ఈ అధ్యయన సామగ్రిని రూపొందించారు. నిరుద్యోగ అభ్యర్థులకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా వారి సన్నద్ధతకు తోడ్పాటు అందించాలని నిర్వాహకులు భావిస్తున్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో యువత ఎంతో కష్టపడుతోందని తెలిపారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు నిరంతర సాధనతో పాటు నాణ్యమైన అధ్యయన సామగ్రి కూడా అవసరమని పేర్కొన్నారు. పరీక్షల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన కరెంట్ అఫైర్స్ మెటీరియల్ అభ్యర్థుల ప్రిపరేషన్‌కు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమకాలీన అంశాలపై అవగాహన పెంచుకోవడానికి ఇటువంటి మెటీరియల్ దోహదపడుతుందని చెప్పారు.నిరుద్యోగ యువతకు కేవలం మాటలతో భరోసా ఇవ్వడం కాకుండా, వారి లక్ష్య సాధనకు అవసరమైన విద్యా వనరులను అందించేందుకు ప్రయత్నించడం అభినందనీయమని కేటీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో చొరవ తీసుకున్న బీఆర్ఎస్ నాయకుడు రాకేశ్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన సమాచారం, అధ్యయన సామగ్రి అందుబాటులో ఉండటం వారి సన్నద్ధతకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే ఆశయంతో నిరుద్యోగ యువత చేస్తున్న కృషికి తగిన ఫలితం దక్కాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ప్రతి అభ్యర్థి తన లక్ష్యాన్ని చేరుకుని కుటుంబ సభ్యుల ఆశలను నెరవేర్చుకోవాలని కోరుకున్నారు. పరీక్షల సమయంలో సరైన ప్రణాళికతో చదువుతూ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. యువత విజయం సాధించడం సమాజానికి కూడా మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు.నిరుద్యోగ యువత భవిష్యత్తుకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని కేటీఆర్ పేర్కొన్నారు. ఉద్యోగార్థులకు అవసరమైన విద్యా వనరులు అందించే కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ కరెంట్ అఫైర్స్ స్టడీ మెటీరియల్ ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత విజయం సాధించడమే లక్ష్యంగా ఇటువంటి ప్రయత్నాలకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్

2026కు లోగో, మస్కట్ ఆవిష్కరణ

ఢిల్లీలోని కేంద్ర మంత్రి అధికారిక నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. జాతీయ స్థాయి యువ క్రీడా పోటీల నిర్వహణకు తెలంగాణ సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు. పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, క్రీడాకారులకు కల్పించాల్సిన సదుపాయాలపై ఈ సందర్భంగా చర్చించారు.హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లా కేంద్రాల్లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహించేందుకు అవసరమైన స్టేడియాలను సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. మొత్తం 27 క్రీడాంశాల్లో పోటీలు జరగనున్నాయని, దేశవ్యాప్తంగా 7 వేల మందికి పైగా క్రీడాకారులు పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో పోటీల నిర్వహణకు అనుగుణంగా మౌలిక వసతులు, క్రీడా సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను కూడా ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మూడేళ్ల వ్యవధిలోనే క్రీడా బడ్జెట్‌ను రూ.113 కోట్ల నుంచి రూ.465 కోట్లకు పెంచినట్లు వివరించారు. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, మౌలిక సదుపాయాల కల్పన, ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఈ నిధులు ఉపయోగపడనున్నాయని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 61 మినీ స్టేడియాల నిర్మాణం పూర్తయిందని, మరో 15 స్టేడియాల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణతో తెలంగాణలో క్రీడా వాతావరణం మరింత విస్తరించడంతో పాటు యువ క్రీడాకారులకు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం లభించనుంది. డిసెంబర్ 11 నుంచి ప్రారంభం కానున్న ఈ పోటీల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లను కొనసాగిస్తోంది.

కాంగ్రెస్, బీజేపీ నేతల తీరు తెలంగాణ ఆత్మగౌరవానికి భంగం: కేటీఆర్

బీజేపీ నాయకుల వ్యవహారశైలిపైనా కేటీఆర్ ఆక్షేపణ వ్యక్తం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా తెలంగాణకు చెందిన ఒక కేంద్ర మంత్రి ఆయన చెప్పులు మోశారని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఆయన కాళ్లు మొక్కారని ఆరోపించారు. రాష్ట్రానికి చెందిన నాయకులు జాతీయ స్థాయి నేతల ముందు ప్రదర్శిస్తున్న ఈ తరహా వైఖరి ప్రజలు ఇచ్చిన పదవుల గౌరవాన్ని తగ్గించేలా ఉందని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ నేతల తీరు అత్యంత సిగ్గుచేటుగా, అవమానకరంగా ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలు తమ నాయకులకు అప్పగించిన బాధ్యతలు, పదవులు వ్యక్తిగత విధేయతను ప్రదర్శించేందుకు కాదని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన నాయకులు తమ హోదాకు తగిన గౌరవాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. జాతీయ పార్టీల నాయకుల పట్ల చూపుతున్న విధేయత కంటే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రాధాన్యం ఇవ్వాలని పరోక్షంగా హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమే ఆత్మగౌరవ పునాదులపై జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల గౌరవం, స్వాభిమానం తెలంగాణ రాజకీయాల్లో కీలకమైన విలువలని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ జాతీయ నాయకత్వాలు ఈ విలువలను అర్థం చేసుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రానికి చెందిన నాయకులు తమ పదవుల గౌరవాన్ని కాపాడుకుంటూ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి.

మొదటిపేజీ తరువాయి

గ్రామీణ ఆర్థికాభివృద్ధికి పశు సంపద పరిరక్షణ కీలకం: గవర్నర్ శివప్రతాప్ శుక్లా

ప్రకృతి వనరుల పరిరక్షణలోనూ పశువులకు ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతుల జీవనోపాధి, వ్యవసాయ ఉత్పత్తి, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు పశుసంపద సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భారతీయ సంప్రదాయ పరిజ్ఞానాన్ని ఆధునిక విజ్ఞానం, సాంకేతికత, నూతన ఆవిష్కరణలతో అనుసంధానించాల్సిన అవసరం ఉందని శివప్రతాప్ శుక్లా అన్నారు. విద్యార్థులు పశు పోషణ, పాల ఉత్పత్తుల శుద్ధి, సహజ వ్యవసాయం వంటి రంగాల్లో అవకాశాలను అన్వేషించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోనే ఉపాధి అవకాశాలను సృష్టించేలా నూతన ఆలోచనలతో ముందుకు రావాలని, గ్రామీణ వ్యాపార రంగంలోనూ యువత రాణించేందుకు ప్రయత్నించాలని ప్రోత్సహించారు. రాష్ట్రస్థాయి గో విజ్ఞాన పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గవర్నర్ పురస్కారాలు అందజేశారు. భారతీయ సంప్రదాయాలు, గోవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వాహకులు చేస్తున్న కృషిని అభినందించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా యువతకు సంప్రదాయ విజ్ఞానంపై ఆసక్తి పెరుగుతుందని, పశుసంపద ప్రాధాన్యాన్ని తదుపరి తరాలకు తెలియజేయడానికి అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. సంప్రదాయ జ్ఞానాన్ని కాపాడుకుంటూనే ఆధునిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ రెండింటి సమన్వయంతో వ్యవసాయం, పశుపోషణ, గ్రామీణ పరిశ్రమలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. స్వయం సమృద్ధి భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కీలకమని పేర్కొన్నారు. పశుసంపద పరిరక్షణ, సహజ వ్యవసాయం, పర్యావరణ సంరక్షణకు సమాజంలోని అన్ని వర్గాలు బాధ్యతగా కృషి చేయాలని కోరారు.

మొదటిపేజీ తరువాయి

మంత్రి పొంగులేటికి వేలాది బైకులతో కాంగ్రెస్ శ్రేణుల ర్యాలీ

ఖమ్మం, నవంబర్ 15 అక్షరం న్యూస్.

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఆయన చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం రాత్రి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గొల్లగూడెం నుంచి ఖమ్మం నగరంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ వరకు వేలాది బైకులతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా సాగారు. జై కాంగ్రెస్.. జై ఇందిరమ్మ ఇళ్ల శీనన్న నినాదాలతో రహదారులు మార్మోగాయి. తిరుమలాయపాలెం మండలం మీదుగా వస్తున్న మంత్రి పొంగులేటికి గొల్లగూడెం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రారంభమైన ర్యాలీ ఉత్సాహంగా ముందుకు సాగింది. దారిపొడవునా కాంగ్రెస్ జెండాలు రెపరెపలాడగా, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు. అభిమానుల ఉత్సాహాన్ని చూసిన మంత్రి కారు పైభాగంలోకి చేరుకుని చేతులు ఊపుతూ అభివాదం చేశారు. దీంతో ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తల్లో మరింత ఉత్సాహం కనిపించింది.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా 968 మందికి ప్రభుత్వం చేయూత పథకం కింద పింఛన్లు మంజూరు చేసింది. అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసేందుకు మంత్రి పొంగులేటి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పింఛన్ల మంజూరుతో లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం అందనుంది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని మంత్రి పొంగులేటి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. చేయూత పింఛన్ల మంజూరు ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఒకవైపు 968 మందికి పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ, మరోవైపు వేలాది బైకులతో కాంగ్రెస్ శ్రేణుల ర్యాలీతో ఏదులాపురం మున్సిపాలిటీలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మార్కెట్ చైర్మన్ బైరు హరినాథబాబు, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కిషోర్ నాయక్, డివిజన్ల అధ్యక్షులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మంత్రి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చేయూత పెన్షన్ల సీపీఐ డిమాండ్

వృద్ధులు, మహిళల ఆవేదన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /నవంబర్ 15 /అక్షరం న్యూస్:



వయసు మీదపడిన వృద్ధులు మరియు మహిళలు అనారోగ్య సమస్యలతో సతమతమవుతుంటే, ప్రభుత్వం ప్రకటించిన చేయూత పెన్షన్ లో వారికి అవకాశం కల్పించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ములకలపల్లి మండల సమితి తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.మధుమేహం (డయాబెటిస్), బీపీ (రక్తపోటు) తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వృద్ధులు, నెలకు సరిపడా మందులు కొనుగోలు చేయడానికి కూడా డబ్బుల్లేక అల్లాడిపోతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోకాలంగా పెన్షన్ వస్తుందన్న ఆశతో ఎదురుచూస్తున్న అర్హులకు నిరాశే మిగులుతుండటం చాలా బాధాకరమని పేర్కొన్నారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించి, అర్హులైన ప్రతి వృద్ధుడికి మరియు మహిళకు వెంటనే చేయూత పెన్షన్ మంజూరు చేయాలని సీపీఐ ములకలపల్లి మండల సమితి తరపున ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వృద్ధులు, మహిళలకు చేయూత పెన్షన్ అందక మందుల కోసం పడుతున్న ఇబ్బందులు. అర్హులైన ప్రతి ఒక్కరికీ తక్షణమే పెన్షన్ ఇవ్వాలని సీపీఐ ములకలపల్లి మండల సమితి డిమాండ్.

ఆపదలో అండగా వాకర్స్ అసోసియేషన్

- ఇద్దరు బాధితులకు ఆర్థిక సహాయం

పెద్దపల్లి జిల్లా /సుల్తానాబాద్,/ నవంబర్ 15/అక్షరం న్యూస్.



సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రినగర్‌కు చెందిన మంగళ రాము క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా, ఇటీవల రోడ్డు ప్రమాదంలో వాలీబాల్ క్రీడాకారుడు, హర్ష హైస్కూల్ కరస్పాండెంట్ ఇక్బాల్ గాయపడ్డారు. వీరి పరిస్థితిని తెలుసుకున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి, ఇరువురికీ కలిపి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, సమాజంలో ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి ఊహించని పరిస్థితుల్లో బాధిత కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటాయని, అలాంటి సమయంలో చిన్నపాటి ఆర్థిక సహాయం కూడా వారికి ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు.సేవాభావంతో ఇలాంటి కార్యక్రమాలను చేపడుతూ, అవసరమైన వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు వాకర్స్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. సమాజంలో మానవత్వం, పరస్పర సహకారం, సేవా దృక్పథం పెంపొందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చొప్పరి సుమన్, ప్రధాన కార్యదర్శి నిట్టూరి శ్రీనివాస్, కోశాధికారి కామిని శ్రీకాంత్, సభ్యులు కొమురవెల్లి భాస్కర్, పల్ల సురేష్, రాజేంద్రప్రసాద్, ఉల్లంగుల శ్రీనివాస్, ఎనగందుల మల్లేశం, కోడెం అజయ్, వల్స మల్లేశం, పైడ ఆంజనేయులు, కట్ల రాజమౌళి, సుంక వేణు, మహమ్మద్ ఖాసీం, దూడం లింగమూర్తి, శ్రీగిరి సుధాకర్, కామిని వెంకటేశం, రామకృష్ణ, దేవరకొండ ప్రకాష్, రాఘవులు, జగన్, గెల్లు మధుకర్, బూడిద స్వామి, ఎలగందుల ఎల్లయ్య, కొయ్యడ సంతోష్, ఎం డి ముస్తఫా, సిరిపురం రమేష్, రాజు, తిరుపతి, సలకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని ఆదుకోవాలని సంకల్పంతో తమ వంతు సహాయాన్ని అంధించిన సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల సేవలను పట్టణ ప్రముఖులు మేధావులు,స్వచ్ఛంద సంస్థలు కొనియాడారు. మానవతా విలువలు చాటుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని అభినంధించారు.

పర్మిషన్ జి.ప్లస్2, అంతస్తులు 5, 6..!

సిఎంసి కమిషనర్ ఆదేశాలు బేకాతర్

శేరిలింగంపల్లి అక్షరం క్రైమ్ బ్యూరో:



మియాపూర్ సర్కిల్ చందానగర్ డివిజన్ సురక్ష కాలనీలో పర్మిషన్ జి.ప్లస్2 తీసుకుని అక్రమ అంతస్తులు 5, 6 చేస్తుంటే జిహెచ్ఎంసి, టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులకు మాత్రమే పరిమితమై, అందినకాడికి దండుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మియాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన మున్సిపల్ అధికారులు, అక్రమ నిర్మాణాలకు అండగా ఉండి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతుంటే చూసి చూడనట్లు ఉండడం పట్ల పలువురు నెటిజెన్లు జిహెచ్ఎంసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సురక్ష కాలనీ, విద్యానగర్, బంధన్ కొమ్ము పరిసర ప్రాంతాలలో విచ్చలవిడిగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారు.

టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ముట్టజెప్పి..?

ఈమధ్య 60, 70 గజాలలో 5, 6 ఫ్లోర్ల నిర్మాణం చేసి నిట్ట నిలువునా కూలిపోయిన సంగతి హైదరాబాద్ వాసులు ఇంకా మరిచిపోలేదు. సిఎంసి కమిషనర్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ సమీక్షించి అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. 200 గజాలలో పూర్తి సెట్ బ్యాక్ వదిలి, జి.ప్లస్ 2 వరకు పర్మిషన్ తీసుకొని నిర్మించుకోవచ్చు అని సైబరాబాద్ సీఎంసి కమిషనర్ తెలిపారు. జి.ప్లస్2 కు పర్మిషన్ తీసుకుని అదనపు అంతస్తులు నిర్మించడంలో బిల్డర్లు సఫలమవుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ముట్టజెప్పి, అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారని సురక్ష కాలనీ ప్రాంతంలో ఉన్న ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ ఆదేశాలను నిర్వీర్యం చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు బిల్డర్లకు అనుకూలంగా వ్యవహరించడం ఇదేమి కొత్త కాదని తమకు అందిన కాడికి దండుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని జిహెచ్ఎంసి అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సురక్ష కాలనీలో పర్మిషన్ కి మించి అక్రమ అంతస్తులు

పర్మిషన్ జి.ప్లస్2,
అక్రమ అంతస్తులు 6..!
సిఎంసి కమిషనర్ ఆదేశాలను
బికాతర్ చేస్తున్న బిల్డర్లు.
పట్టించుకోని టౌన్ ప్లానింగ్
అధికారులు..!

చందానగర్ డివిజన్ అక్షరం క్రైమ్ బ్యూరో:



మియాపూర్ సర్కిల్ చందానగర్ డివిజన్ సురక్ష కాలనీలో పర్మిషన్ జి.ప్లస్2 తీసుకుని అక్రమ అంతస్తులు 5, 6 చేస్తుంటే జిహెచ్ఎంసి, టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులకు మాత్రమే పరిమితమై, అందినకాడికి దండుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మియాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన మున్సిపల్ అధికారులు, అక్రమ నిర్మాణాలకు అండగా ఉండి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతుంటే చూసి చూడనట్లు ఉండడం పట్ల పలువురు నెటిజెన్లు జిహెచ్ఎంసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సురక్ష కాలనీ, విద్యానగర్, బంధన్ కొమ్ము పరిసర ప్రాంతాలలో విచ్చలవిడిగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారు.

పాటించని సిఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ ఆదేశాలు..!

ఈమధ్య 60, 70 గజాలలో 5, 6 ఫ్లోర్ల నిర్మాణం చేసి నిట్ట నిలువునా కూలిపోయిన సంగతి హైదరాబాద్ వాసులు ఇంకా మరిచిపోలేదు. సిఎంసి కమిషనర్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ సమీక్షించి అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. 200 గజాలలో పూర్తి సెట్ బ్యాక్ వదిలి, జి.ప్లస్ 2 వరకు పర్మిషన్ తీసుకొని నిర్మించుకోవచ్చు అని సైబరాబాద్ సీఎంసి కమిషనర్ తెలిపారు. జి.ప్లస్2 కు పర్మిషన్ తీసుకుని అదనపు అంతస్తులు నిర్మించడంలో బిల్డర్లు సఫలమవుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ముట్టజెప్పి, అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారని సురక్ష కాలనీ ప్రాంతంలో ఉన్న ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ ఆదేశాలను నిర్వీర్యం చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు బిల్డర్లకు అనుకూలంగా వ్యవహరించడం ఇదేమి కొత్త కాదని తమకు అందిన కాడికి దండుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని జిహెచ్ఎంసి అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నల్లగండ్ల చెరువు కట్టపై ఛట్ పూజా చేసిన..

పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి:

ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజా సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ఛట్ పూజా కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మంత్రిప్రగడ సత్యనారాయణ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఛట్ పూజ అనేది ఉదయించే సూర్యుడితో పాటు అస్తమించే సూర్యుడిని కూడా పూజించే ఏకైక పండుగ అని, సాయంత్రం, పెద్ద సంఖ్యలో భక్తులు నదీ తీరాల్లో గుమిగూడి, అస్తమిస్తున్న సూర్యునికి అర్ఘ్యం సమర్పిస్తారు అని తెలియచేశారు. సూర్య భగవానుడు ఛఠీ మాతకు అంకితం చేయబడిన ఈ పవిత్రమైన పండుగను ఉత్తర భారతీయులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఛట్ పూజ ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే గొప్ప ఆధ్యాత్మిక పండుగ అని, సూర్య భగవానుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



పోత్కపల్లి రైల్వే స్టేషన్‌లో ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని

ఓదెల మండలంలోని పోత్కపల్లి రైల్వే స్టేషన్ లో అన్ని ఎక్ష్రెస్లు హాల్టింగ్ ఇవ్వాలి

ఓదెల/ నవంబర్ 15(అక్షరం న్యూస్)



పరిసర ప్రాంతాల ప్రజలు ఎంపీ గడ్డం వంశీకృష్ణను కోరుతున్నారు. నిజాం కాలం నుంచి కొనసాగుతున్న ఈ స్టేషన్‌పై ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, ముత్తారం, మంథని, సుల్తానాబాద్ మండలాలకు చెందిన అనేక గ్రామాల ప్రజలు ఆధారపడి ఉన్నారు. నిత్యం ఆటోలు, బస్సుల ద్వారా వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. అయినప్పటికీ ముఖ్యమైన రైళ్లకు హాల్టింగ్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగజ్‌నగర్--సికింద్రాబాద్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12757/12758), కరీంనగర్--తిరుపతి ఎక్స్‌ప్రెస్ (12761/12762), బల్హార్షా ఎక్స్‌ప్రెస్ (17035), బతుకమ్మ ప్రత్యేక రైళ్లు (07711/07712) పోత్కపల్లిలో ఆపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా తిరుపతి వెళ్లే భక్తులు జమ్మికుంటకు వెళ్లాల్సి రావడంతో అదనపు ఖర్చులు, సమయం వృథా అవుతున్నాయని తెలిపారు. అలాగే ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంను రెండో ప్లాట్‌ఫాం వరకు విస్తరించి, వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్‌చైర్ మార్గం ఏర్పాటు చేయాలని, బుకింగ్ సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. పెద్దపల్లి--విజయవాడ పుష్‌పుల్ రైలును కూడా పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవ తీసుకొని రైల్వే అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సామాజిక కార్యకర్త నస్పూరి రామస్వామి కోరారు.

ఆరోగ్యమే మహాభాగ్యం..

తోటి నేతకు మాజీ సర్పంచుల అండ!

కమలాపురం మాజీ సర్పంచ్ గొల్ల పెంటయ్య పరామర్శ

హాజరైన మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బైటి రాజేష్, వాడే నాగరాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /నవంబర్ 15 /అక్షరం న్యూస్:

కమలాపురం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం సహాయ కార్యదర్శి గొల్ల పెంటయ్య అకస్మాత్తుగా గుండెపోటుకు గురై, ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో అత్యవసర శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తోటి ప్రజాప్రతినిధి, మిత్రుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు మండల మాజీ సర్పంచ్‌లు ఆత్మీయంగా కదిలివచ్చారు.మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు బైటి రాజేష్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి వాడే నాగరాజు ఆధ్వర్యంలో పలువురు మాజీ సర్పంచ్‌లు గొల్ల పెంటయ్య గారి నివాసానికి వెళ్లి ఆయన్ని ఘనంగా పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, మనోధైర్యాన్ని నింపారు. త్వరలోనే ఆయన పూర్తి ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కీసరి శ్రీనివాస్, సున్నం సుధాకర్ తదితరులు పాల్గొని పెంటయ్య గారికి తమ సంఘీభావం తెలిపారు. కష్టకాలంలో తోటి నేతలు చూపిన ఈ ఆప్యాయత స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



మహిళా సంఘాల కొనుగోలు కేంద్రాలకు మంగళం!

గతంలో 12 ఐకేపీ కేంద్రాలు.. ఇప్పుడు 3 తోనే పరిమితం !

డీసీఎంఎస్ కేంద్రాల ఊసే లేదు.. అంత సొసైటీ కేంద్రాలు కొనసాగుతున్నాయా? ప్రభుత్వ నిర్ణయాలపై ఓదెల మండలంలో చర్చ

ఓదెల/ నవంబర్ 15(అక్షరం న్యూస్)

ఓదెల: మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం.. క్షేత్రస్థాయిలో మాత్రం మహిళా సంఘాలకు ఉన్న ఉపాధి అవకాశాలను ఒక్కొక్కటిగా తగ్గిస్తోందా? ఓదెల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో చోటుచేసుకుంటున్న మార్పులు ఈ ప్రశ్నలకు తావిస్తున్నాయి. గతంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఈ సీజన్‌లో 3 కేంద్రాలు వచ్చేసరికి పూర్తిగా నిలిపివేస్తారా? దీని వెనుక ఆంతర్యమేమిటనే చర్చ మొదలైంది.

గతంలో 26 కొనుగోలు కేంద్రాలు

గత ప్రభుత్వ హయాంలో ఓదెల మండలంలో మొత్తం 26 ధాన్యం కొనుగోలు కేంద్రాలు వివిధ సంస్థల ద్వారా నిర్వహించేవారు. ఇందులో ఐకేపీ మహిళా సంఘాల ద్వారా 12 కేంద్రాలు, డీసీఎంఎస్ ద్వారా 4 కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (సొసైటీల) ద్వారా కేంద్రాలు కొనసాగేవి. దీంతో రైతులకు ధాన్యం విక్రయించేందుకు స్థానికంగా కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండటంతో పాటు మహిళా సంఘాలకు కూడా ఉపాధి, ఆదాయ అవకాశాలు లభించేవి.

క్రమంగా తగ్గిన కేంద్రాలు

ప్రస్తుత ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాల నిర్వహణలో మార్పులు చోటుచేసుకున్నాయి. గతంలో 12 ఐకేపీ కేంద్రాలు ఉండగా వాటిని 7 కేంద్రాలకే పరిమితం చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు డీసీఎంఎస్ ఆధ్వర్యంలోని నాలుగు కేంద్రాలను పూర్తిగా తొలగించారు. సొసైటీల ద్వారా నిర్వహించే కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఐకేపీ కేంద్రాల సంఖ్య తగ్గించడంతో మహిళా సంఘాలకు అవకాశాలు తగ్గిపోయాయి. తాజాగా ఈ సీజన్‌లో ఐకేపీ ద్వారా నిర్వహించే కొనుగోలు కేంద్రాలను. మరి తగ్గించి 3 కేంద్రాలు కొనసాగుతున్నాయి వచ్చే సీజన్లో పూర్తిగా నిలిపివేస్తారా? మహిళా సంఘాలను మరింత ఆందోళనకు గురిచేస్తోంది.

మహిళా సంఘాలపై వివక్ష ఎందుకు?

మహిళా సంఘాల సభ్యులు కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా ఆర్థికంగా కొంత బలోపేతం కావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పొందేవారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణతో మహిళలకు గుర్తింపు, ఆదాయం లభించేవి. అలాంటి అవకాశాలను పూర్తిగా నిలిపివేయడం వెనుక కారణాలేమిటనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలు నిర్వహించే సామర్థ్యం లేదా? గతంలో విజయవంతంగా నిర్వహించిన కేంద్రాలను ఇప్పుడు ఎందుకు నిలిపివేస్తున్నారు? మహిళా సంఘాలను ఉద్దేశపూర్వకంగానే పక్కన పెడుతున్నారా? లేక ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయమా? అన్నది అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.



రైతులకు కొనుగోళ్ల కష్టాలు తప్పవా?

కొనుగోలు కేంద్రాల సంఖ్య తగ్గడం వల్ల రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. గ్రామాల వారీగా కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోతే రైతులు దూర ప్రాంతాలకు ధాన్యం తరలించాల్సి రావచ్చు. రవాణా ఖర్చులు, నిరీక్షణ, ఇతర ఇబ్బందులు రైతులపై అదనపు భారంగా మారే అవకాశం ఉంది.

అధికారుల సమాధానం ఎప్పుడు?

ఓదెల మండలంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను పూర్తిగా నిలిపివేయడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమిటి? డీసీఎంఎస్ కేంద్రాలను ఎందుకు తొలగించారు? మహిళా సంఘాలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తారా? ఈ సీజన్‌లో రైతుల ధాన్యం కొనుగోళ్లకు ఎలాంటి ఏర్పాట్లు చేశారు? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. మహిళా సాధికారత ఒకవైపు.. మహిళా సంఘాలకు అందుబాటులో ఉన్న కొనుగోలు కేంద్రాల నిర్వహణ అవకాశాలు మరోవైపు తగ్గిపోవడం చర్చనీయాంశంగా మారింది. ఓదెల మండలంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిలిపివేత వెనుక అసలు కారణం ఏమిటో ప్రభుత్వం వెల్లడించాలి. మహిళా సంఘాలకు తిరిగి కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తారా? లేక ఈ అవకాశాలకు శాశ్వతంగా తెరదించారా? అన్నది వేచి చూడాల్సిందే!

ఎన్టీఆర్ నగర్, తాజ్ నగర్ తాగునీటి సమస్యకు పరిష్కారం

సాయిబాబా, రాగం హరిశంకర్ యాదవ్

శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి:

నల్లగండ్ల డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ తాజ్ నగర్‌లో తాగునీటి సమస్య కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీలో బోర్ ఏర్పాటు చేయించడం జరిగింది. నూతనంగా ఏర్పాటు చేసిన బోర్‌ను ప్రారంభించి, నీటిని విడుదల చేయడంతో కాలనీ ప్రజలకు తాగునీటి సదుపాయం అందుబాటులోకి వచ్చింది. దీంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ సమస్యను పరిష్కరించేందుకు ముందుకు వచ్చి సహకరించిన కొమిరిశెట్టి సాయిబాబా కి, రాగం హరిశంకర్ యాదవ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ నాయక్, మోహన్ నాయక్, ఎం. శంకర్, ఎం. హిరియా, ఎం. రాజు, ఎం. రవి, ఎం. జంపా, లోకేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే దాసరి

ఓదెల/ నవంబర్ 15(అక్షరం న్యూస్)

ఓదెల: మండలంలో నీ జీలకుంట గ్రామములో బిఆర్ఎస్ నాయకుడు వార్డ్ మెంబర్ దొడ్డిపల్లి శ్రీనివాస్ కూతురు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమములో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్తి సమ్మిరెడ్డి,బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,మాజీ ఎంపీటీసీ రౌతు జలపతి,చర్లపల్లి సురేష్ గౌడ్,నల్ల రమణారెడ్డి,రాధాకృష్ణ రెడ్డి,మారెల్లి రవీందర్,నీలా రమేష్,తిరుపతిరెడ్డి, విలాస్,కోమల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



ఐకమత్యంతోనే సంఘం అభివృద్ధి

- ఆర్యవైశ్యులంతా సేవా కార్యక్రమాల్లో ముందుండాలి..

- వనభోజనాల కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తోట సురేష్...

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ నవంబర్ 15/అక్షరం న్యూస్:-

ఆర్యవైశ్యుల మధ్య ఐకమత్యం, పరస్పర సహకారం మరింత బలోపేతం కావాలని హనుమకొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోట సురేష్ అన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన పేదలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వనభోజనాల కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. మండలంలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు కుటుంబ సమేతంగా వనభోజనాలకు తరలివెళ్లి రోజంతా ఆనందంగా గడిపారు. ఒకేచోట సమావేశమైన సభ్యులు పరస్పరం ఆప్యాయంగా పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆటపాటలు, ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య వనభోజనాల కార్యక్రమం సందడిగా సాగింది.ఈ సందర్భంగా సంఘం అభివృద్ధి భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలు సభ్యుల మధ్య ఐకమత్యం సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సభ్యులు విస్తృతంగా చర్చించుకున్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు తోట సురేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ కుల సంఘం అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. సంఘంలో ప్రతి సభ్యుడికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ ఐకమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. కేవలం సంఘ కార్యక్రమాలకే పరిమితం కాకుండా సమాజంలో నిరుపేదలు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. సేవాభావం పరస్పర సహకారం ఐకమత్యం సంఘానికి బలమని పేర్కొన్నారు.ఇలాంటి ఆత్మీయ సమావేశాలు సభ్యుల మధ్య స్నేహసంబంధాలను పెంపొందించడంతోపాటు సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులోనూ ఐకమత్యంతో మరిన్ని సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, గౌరవ అధ్యక్షుడు అంచూరి సదానందం, జిల్లా ఉపాధ్యక్షుడు మునేందర్, కార్యదర్శులు బల్లు రమేష్, అంచూరి వెంకట్రాజం, భూపతి విజయ్, ప్రకాష్, చొల్లేటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జనజాతీయ దివస్ బిర్సా ముండా జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ నవంబర్ 15 /అక్షరం న్యూస్:

పొగళ్లపల్లి గ్రామపంచాయతీలో జనజాతీయ గౌరవ దివస్ సందర్భంగా ఆదివాసీ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మడకం రవి ముఖ్య అధ్యక్షులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసీల హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భగవాన్ బిర్సా ముండా వీరోచితంగా పోరాడారని తెలిపారు. ఆదివాసీ సమాజ అభ్యున్నతి కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. బిర్సా ముండా జీవిత చరిత్రను, ఆదివాసీల హక్కులకై ఆయన చేసిన పోరాటాల ప్రాముఖ్యతను గ్రామ ప్రజలకు క్లుప్తంగా వివరించారు.భగవాన్ బిర్సా ముండా ఆశయాలు, ఆయన ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని సర్పంచ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొయ్యల రాజేశ్వరి, పాయం నరసింహారావు, మడకం నరేష్, కీసరి ప్రసాద్, వెలకం రాము, సాయం నాగమణి, కీసరి మంగమ్మ, పాయం జానకి, కీసరి జ్యోతి, తంగేళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ములకలపల్లి యువత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /నవంబర్ 15 /అక్షరం న్యూస్:

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని ములకలపల్లి మండల యువత ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడపా నాగేశ్వరరావు, తుమ్మల అభిమాని ఈర్ల కిరణ్ కుమార్, వల్లేపు మహేష్, వేముల శ్రీను, జరుపుల బాలాజీ, వేముల వెంకట్‌తో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువత పాల్గొన్నారు.







యాసంగిలో వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

- సబ్సిడీపై విత్తనాలు, స్ప్రింక్లర్లు, మల్చింగ్ సదుపాయం
- రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి.
- మండల వ్యవసాయ అధికారి పద్మ..

హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి నవంబర్ 15/అక్షరం



న్యూస్:-యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గే అవకాశాలు ఉండటంతోపాటు విద్యుత్ సరఫరాలోనూ సమస్యలు తలెత్తే పరిస్థితులు ఉన్నాయని ఈ నేపథ్యంలో రైతులు వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు నూనెగింజలు కూరగాయల సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి పద్మ సూచించారు. తక్కువ నీటితో తక్కువ పెట్టుబడితో పంటలు సాగు చేయడమే కాకుండా చీడపీడల సమస్యలను తగ్గించుకోవడంతోపాటు భూసారాన్ని పెంపొందించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆరుతడి పంటలు కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రైతులకు సబ్సిడీపై విత్తనాలు, స్ప్రింక్లర్లు, మల్చింగ్ సదుపాయాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా గరిష్ఠంగా 25 ఎకరాల వరకు రైతులు సమిష్టిగా ముందుకొచ్చి సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నట్లయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం సబ్సిడీ అందించనున్నట్లు వివరించారు.ఈ పథకాల అమలులో భాగంగా గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) పర్యటించి ఆరుతడి పంటలు కూరగాయలు సాగు చేయడానికి ఆసక్తి చూపే రైతుల వివరాలు పేర్లను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకుని సాగు వ్యయాన్ని తగ్గించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పద్మ సూచించారు. రైతులు ఏఈఓలను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన తల్లాడ నాయకులు

ఖమ్మం/తల్లాడ నవంబర్ 15 (అక్షరం న్యూస్)

తల్లాడకు చెందిన యాచవరపు అనంతరెడ్డి, లక్ష్మీ దంపతుల కుమార్తె స్వాతికి హైదరాబాద్ కు చెందిన విష్ణువర్ధన్ రెడ్డితో వివాహం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడకు చెందిన తల్లాడ మాజీ విడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, కేసర వెంకటరెడ్డి, దగ్గుల నర్సిరెడ్డి, యాచవరపు వెంకటరెడ్డి, దగ్గుల అనంతరెడ్డి, యాచవరపు పురుషోత్తం రెడ్డి, యాచవరపు పెద్ద వెంకటరెడ్డి, శైలేందర్ రెడ్డి హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ నాయకులు పాల్గొన్నారు.



గన్నవరం గ్రామంలో వ్యక్తిత్వ వికాసం పై ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

ఖమ్మం/ వైరా నవంబర్ 15 (అక్షరం న్యూస్)

వైరా మండల పరిధిలోని గన్నవరం గ్రామంలోని ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయిని (ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం) పరిధిలో పి. లత గ ఆధ్వర్యంలో లింపాక్ట్ సంస్థ ద్వారా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, వ్యక్తిగత అభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ, సామాజిక అవగాహన, తల్లిదండ్రుల బాధ్యతలు, పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే పిల్లల అభ్యసన స్థాయిని మెరుగుపరచడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, ప్రత్యేక శ్రద్ధ అవసరమైన విద్యార్థులను గుర్తించి తగిన సహాయ సహకారాలు అందించడం వంటి అంశాలపై వివరించడం జరిగింది. కార్యక్రమానికి వైరా మండల విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరైనారు.లింపాక్ట్లం స్థ ప్రతినిధులు ఎండి.నవాబ్ పాషా,వి.డి.ఎస్. ప్రసాద్,బి.కర్ణ ,టి.ఎస్ . స్కూల్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం శ్రీమతి పి. లత పాల్గొన్నారు.గన్నవరం ఉపాధ్యాయులు.ఎస్ ఎం సి చైర్మన్ (పి.ఎస్ స్కూల్) పాఠశాల కమిటీ సభ్యులు.జడ్పీ ఎస్ఎస్ ఉపాధ్యాయులు, పిఎస్ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు.విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్ చౌరస్తాలో బైకుల ఇష్టారాజ్యం!

- రోడ్డుపైనే పార్కింగ్.. బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం.

- వ్యాపారులు, ప్రయాణికుల అవస్థలు.. ట్రాఫిక్ నియంత్రణ అధికారులకు పట్టదా?

హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / నవంబర్ 15 / అక్షరం న్యూస్:



ములకనూరు బస్టాండ్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రహదారులపైనే ద్విచక్ర వాహనాలను ఇష్టానుసారంగా నిలిపివేస్తుండటంతో ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బస్టాండ్ చౌరస్తాలోని దుకాణాల ముందు బైకులు, ఇతర వాహనాలను అడ్డదిడ్డంగా నిలిపివేయడంతో వ్యాపార కార్యకలాపాలకు సైతం ఆటంకం కలుగుతోందని స్థానిక వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ములకనూరు నుంచి కొత్తకొండ, హన్మకొండ వైపు వెళ్లే ప్రధాన రహదారులపై వాహనాల పార్కింగ్ అస్తవ్యస్తంగా మారింది. బస్సులు వెళ్లాల్సిన మార్గంలోనే ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను నిలిపివేస్తుండటంతో బస్సులు ముందుకు కదలలేని పరిస్థితి నెలకొంటోంది. దీంతో బస్సు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి బస్సులు వెళ్లేందుకు దారి లేకపోవడంతో ట్రాఫిక్ నిలిచిపోతోందని ప్రయాణికులు వాపోతున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఏదీ?

ప్రధాన కూడలిలో ఇంతటి ట్రాఫిక్ సమస్య నెలకొన్నప్పటికీ సంబంధిత అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాల పార్కింగ్‌ను నియంత్రించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ సమస్యను చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టకపోవడంతో రోజువారీగా ఈ సమస్య మరింత తీవ్రమవుతోందని స్థానికులు అంటున్నారు.

ఇప్పటికైనా పై అధికారులకు చర్యలు తీసుకోవాలని..

ములకనూరు బస్టాండ్ చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధాన రహదారులపై వాహనాల పార్కింగ్‌ను నిషేధించి బస్సులు సజావుగా వెళ్లేందుకు ప్రత్యేక మార్గం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అవసరమైతే నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేసి నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట..

రూ.15 లక్షలతో స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం!

ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చేతుల మీదుగా పనులకు శ్రీకారం.. హర్షం వ్యక్తం చేసిన ముస్లిం మైనారిటీ వర్గాలు

మద్నూర్ / నవంబర్ 15 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)



మద్నూర్: మైనారిటీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మరో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మద్నూర్ కేంద్రంలోని ముస్లిం మైనారిటీ స్మశాన వాటికకు రూ.15 లక్షల నిధులు మంజూరు చేయించి, ప్రహరీ గోడ నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించాడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు జావీద్ పటేల్ తెలిపారు.మద్నూర్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ముస్లిం మైనారిటీ స్మశాన వాటిక వద్ద నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుతో పాటు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షుడు అజీమ్ లాల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా పార పట్టుకొని నిర్మాణ పనులను ప్రారంభించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మైనారిటీలకు ఎమ్మెల్యేకు ఘన సన్మానం

స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.15 లక్షల నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడంతో స్థానిక ముస్లిం మైనారిటీ నాయకులు, ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావును శాలువాతో ఘనంగా సన్మానించారు. జావీద్ పటేల్, సొలే మియా తదితరులు ఎమ్మెల్యేను సత్కరించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మైనారిటీ అభివృద్ధికి నిరంతర సహకారం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ.. మైనారిటీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. మద్నూర్ కేంద్రంలోని స్మశాన వాటికల అభివృద్ధి, షాదీఖానాకు సంబంధించిన సమస్యలు, అవసరాలపై మైనారిటీ వర్గాల నాయకులతో చర్చించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అవసరమైన మరిన్ని నిధులు మంజూరు చేయించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.

మైనారిటీ వర్గాల్లో హర్షాతిరేకాలు

స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం వల్ల భవిష్యత్తులో స్థల భద్రతతో పాటు పరిసరాల పరిరక్షణకు ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. తమ చిరకాల అవసరాన్ని గుర్తించి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ముస్లిం మైనారిటీ వర్గాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, కామారెడ్డి జిల్లా మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్ లాల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి, సీనియర్ నాయకుడు చౌలవార్ హన్మాండ్లు స్వామి, మీర్జాపూర్ ఆలయ చైర్మన్ రామ్ పటేల్, జావీద్ పటేల్, సొలే మియా, బాబా సేట్, అహ్మద్, ఏజాస్ తదితరులతో పాటు ముస్లిం మైనారిటీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి చేయూత

మద్నూర్ మండలంలో 575 నూతన ఆసరా పెన్షన్ల పంపిణీ!

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే

మద్నూర్ / నవంబర్ 15 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):



పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మద్నూర్ మండల కేంద్రంలో నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా మంజూరైన పెన్షన్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

మద్నూర్ మండలానికి 575 నూతన పెన్షన్లు!

మద్నూర్ మండల పరిధిలో మొత్తం 575 నూతన చేయూత ఆసరా పెన్షన్లు మంజూరు కావడంతో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎన్నో రోజులుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు కొత్తగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమైంది.

ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందాలి: ఎమ్మెల్యే కాంతారావు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత ఆసరా పెన్షన్లు మంజూరు చేయించి అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.గత ప్రభుత్వ పాలనతో పోలిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నూతన చేయూత పెన్షన్లతో పాటు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు.

సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

వృద్ధాప్యంలో ఆసరాగా నిలిచే పెన్షన్లు, అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు, సొంత ఇంటి కలను సాకారం చేసే ఇందిరమ్మ ఇళ్ల పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు అజీమ్ లాల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి, ఉపసర్పంచ్ వాటనల్ వార్ రమేష్, పంచాయతీ కార్యదర్శి సందీప్, నాయబ్ తహసీల్దార్ ఖాలేఖ్, ఎంపీడీఓ సాయన్న, సీనియర్ నాయకుడు చౌలవార్ హన్మాండ్లు, మీర్జాపూర్ ఆలయ చైర్మన్ రామ్ పటేల్, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను తక్షణమే అమలు చేయాలి

-బీసీ కులసంఘాల ఐక్య వేదిక తెలంగాణ - రాష్ట్ర అధ్యక్షులు కాటం నరసింహ యాదవ్ డిమాండ్

ఖమ్మం/ వైరా నవంబర్ 15

(అక్షరం న్యూస్)



వైరా మండలంలోని కామిశెట్టి కళ్యాణ మండపంలో ఆదివారం బీసీ కులసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ కులసంఘాల ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాటం నరసింహ యాదవ్ ని నిర్వాహకులు ద్విశాలువాతో ఘనంగా సత్కరించారు.?ఈ సందర్భంగా కాటం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం నిర్వహించిన లెక్కల ప్రకారం తెలంగాణలో బీసీ జనాభా 51.08% ఉన్నప్పటికీ, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో వారికి దక్కాల్సిన న్యాయమైన వాటా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీల చెల్లింపుల్లోనూ వివక్ష కొనసాగుతోందని విమర్శించారు.?2023 నవంబర్ 10న కామారెడ్డిలో రాహుల్ గాంధీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 'బీసీ డిక్లరేషన్' హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆయన గుర్తు చేశారు. ?అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 23% నుండి 42% కి పెంచుతామన్న హామీ అమలు కాలేదు.?ప్రభుత్వ సివిల్ నిర్మాణాలు, నిర్వహణ కాంట్రాక్టుల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించలేదు.?ఐదేళ్లలో బీసీల సంక్షేమం కోసం రూ. 1 లక్ష కోట్లు ఖర్చు చేస్తామని, మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ సబ్-ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్తామన్న మాట నిలబెట్టుకోలేదు.?రూ. 3 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న బీసీ విద్యార్థులందరికీ పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, మరియు యువత స్వయం ఉపాధి, ఉన్నత విద్య కోసం పూచీకత్తు లేని వడ్డీ లేని రుణాల హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి.?డిక్లరేషన్ ప్రకటించినప్పుడు హర్షం వ్యక్తం చేసినప్పటికీ, నేడు అమలు విషయంలో ప్రభుత్వ వైఖరి నిరాశ కలిగిస్తోందని ఆయన అన్నారు.?ఎస్సీలకు ప్రస్తుతం ఉన్నట్లే, ఓబీసీలకు కూడా జాతీయ స్థాయిలో చట్టబద్ధమైన జాతీయ ఓబీసీ కమిషన్ ఉందని, ఎవరైనా ఎలాంటి వివక్షకు గురైనా ఓబీసీ కమిషన్ ద్వారా న్యాయం పొందవచ్చని ఆయన భరోసా ఇచ్చారు. అంతేకాకుండా, జనవరి లేదా ఫిబ్రవరి నెలల్లో బీసీ కులసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు జాతీయ ఓబీసీ కమిషన్ ముఖ్య నాయకులు పాల్గొనే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలియజేశారు.బీసీ కులసంఘాల ఐక్య వేదిక (రిజిస్ట్రేషన్ నెం. 527/2016) ఒక రాజకీయేతర సంస్థ అని, బీసీలందరూ ఏకమై ముందుకు సాగినప్పుడే మన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పిలుపునిచ్చారు. వైరా మండల స్థాయిలో అన్ని బీసీ కులాలను కలుపుకొని వైరా మండల కమిటీని ఏర్పాటు చేయాలని, తద్వారా ఖమ్మం జిల్లా కమిటీకి అనుసంధానంగా పనిచేస్తూ హక్కులను సాధించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పిట్టల వెంకటనరసయ్య, సంపసాల వరదరాజు, దొంతు జ్వాలా నరసింహారావు, మనుబోలు వెంకట కృష్ణ, వాకదాని గోపాల కృష్ణ, కాసుల సతీష్ గౌడ్, కోసూరి గోపాల కృష్ణ, పల్లపాటి వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో గోదావరిలో తగ్గుతున్న నీటి ప్రవాహాలు

వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు .. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద ఇసుక బస్తాలతో నీటి నిల్వ సామర్థ్యం పెంపు పనులు వేగవంతం చేయాలి..

మిషన్ భగీరథ ద్వారా మూడు జిల్లాలకు తాగునీటి సరఫరాకు నీటి నిల్వ అత్యంత కీలకం..

సీతమ్మసాగర్ ప్రాజెక్టు పూర్తయితే 36 టీఎంసీల నీటి నిల్వ, 350 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అవకాశం..

ఖమ్మం/ నవంబర్ 15 (అక్షరం న్యూస్)

ఎల్‌నినో ప్రభావంతో గోదావరి నదిలో నీటి ప్రవాహాలు తగ్గుతున్న నేపథ్యంలో రానున్న వేసవిలో తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ఇసుక బస్తాలతో చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.ఆదివారం అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి పరిధిలోని దుమ్ముగూడెం ఆనకట్టను భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి మంత్రి సందర్శించారు. ఆనకట్ట వద్ద ఇసుక బస్తాలతో నీటి నిల్వ మట్టాన్ని పెంచేందుకు చేపడుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఇప్పటివరకు పూర్తయిన మూడు లేయర్లు, మిగిలిన పనులు, నీటి లీకేజీ నివారణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురవడం వల్ల గోదావరి నదిలో నీటి ప్రవాహాలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. సాధారణంగా జనవరి, ఫిబ్రవరి నెలల వరకు ఉండే నీటి ఇన్‌ఫ్లోలు కూడా తగ్గిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల్లో గోదావరి జలాలపై ఆధారపడిన జిల్లాల్లో తాగునీటి అవసరాలను తీర్చడం అత్యంత కీలకమని అన్నారు . ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద ఇసుక బస్తాలతో నీటిని నిల్వ చేసుకునే ఏర్పాట్లు చేపట్టామని, ఇప్పటికే మూడు లేయర్ల పనులు విజయవంతంగా పూర్తయ్యాయని, మరో రెండు లేయర్ల పనులను కూడా పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఈ ఏర్పాట్ల ద్వారా సుమారు 1.2 మీటర్లకు పైగా నీటిమట్టాన్ని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని, తద్వారా రానున్న మూడు నుంచి నాలుగు నెలల పాటు తాగునీటి అవసరాలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవచ్చని అన్నారు. అశ్వాపురం నుంచి మిషన్ భగీరథ పథకం ద్వారా మూడు జిల్లాలకు తాగునీటిని సరఫరా చేయాల్సి ఉందని, అందువల్ల దుమ్ముగూడెం వద్ద నీటిని నిల్వ చేసుకోవడం ఎంతో అవసరమని మంత్రి తెలిపారు. నీటి నిల్వకు ఏర్పాటు చేస్తున్న ఇసుక బస్తాల నుంచి నీరు లీకేజీ కాకుండా ప్రత్యేక రక్షణ షీట్లు ఏర్పాటు చేయాలని, నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు పూర్తయితే దుమ్ముగూడెం వద్ద సుమారు 36 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని, దీనివల్ల 350 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా, మహబూబాబాద్ తదితర జిల్లాలకు గోదావరి జలాలను సరఫరా చేసేందుకు వీలవుతుందని వివరించారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతుల సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి, రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు. సమ్మక్క సారక్క బ్యారేజీ వద్ద అదనంగా మూడు నుంచి నాలుగు టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నామని, ఇందుకు అవసరమైన అనుమతుల కోసం పొరుగు రాష్ట్రాలతో చర్చలు జరపాలని సూచించినట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద ప్రస్తుత పరిస్థితుల్లో గేట్ల నిర్వహణకు సంబంధించి అనుమతుల సమస్యలు ఉన్నందున అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఆనకట్ట వద్ద నీటి ప్రవాహం పెరిగి ఇసుక బస్తాలకు నష్టం కలగకుండా పవర్ హౌస్ ద్వారా నీటిని విడుదల చేసే అవకాశం ఉందని, అవసరాన్ని బట్టి కాటన్ నిర్మించిన గేట్లను కూడా వినియోగించుకోవచ్చని మంత్రి తెలిపారు. నీటి నిల్వకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నప్పుడు గేట్లు, పవర్ హౌస్‌ను మూసివేసి నీటిని నిల్వ చేసుకోవాలని, వరద ప్రవాహం పెరిగినప్పుడు ఇసుక బస్తాలకు నష్టం కలగకుండా తగిన జాగ్రత్తలతో నీటిని విడుదల చేయాలని అధికారులకు సూచించారు.ఇరిగేషన్ శాఖ అధికారులు గత పది రోజులుగా శ్రమించి మూడు లేయర్ల పనులను విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని మంత్రి అన్నారు . మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి నీటి నిల్వకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారులు నిరంతరం సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల్లో గోదావరి పరివాహక జిల్లాల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని, ఈ విపత్కర పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరును సమర్థవంతంగా వినియోగించుకొని ప్రజల తాగునీటి అవసరాలను కాపాడుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మగారి పల్లి సర్పంచ్ కవిత ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మహేశ్వరరావు , ఈఈ రాంబాబు , ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చలోజనగామ పోస్టర్ ఆవిష్కరించిన

ఎల్ హెచ్ పి ఎస్.రాష్ట్ర కార్యదర్శి. కృష్ణా నాయక్ జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్.

ఖమ్మం /తల్లాడ నవంబర్ 15 (అక్షరం న్యూస్)

సత్తుపల్లి నియోజవర్గం. ఎన్టీఆర్ నగర్.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. నందు నాయక్ ఆధ్వర్యంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి. గూగులోతు కృష్ణా నాయక్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు. ధర్మసోత్ దశరథ్ నాయక్. ముఖ్యఅతిథిగా పాల్గొని. జనగామ పోస్టర్ ఆవిష్కరించారు.లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో నవంబర్ 29, 2026న జనగామ జిల్లా కేంద్రంలోని విజయమినీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని కృష్ణ నాయక్ దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు. బంజారా, లంబాడీ గిరిజనుల హక్కుల సాధన, తండాల అభివృద్ధి, గిరిజనుల భూములకు పట్టాలు, విద్యా, ఉద్యోగ, సాంస్కృతిక హక్కుల పరిరక్షణ ప్రధాన లక్ష్యాలుగా ఈ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు.



ఎల్ హెచ్ పి ఎస్ ప్రధాన డిమాండ్లు:

1. రాష్ట్రంలోని తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి. 2. తండాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక తండా డెవలప్మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి. 3. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పట్టాలు జారీ చేయాలి. 4. గిరిజన ఉద్యోగ నియామకాల్లో , ఏజెన్సీ ప్రాంతాల్లో 100% రూ లకు అమలు చేయాలి. 5. గిరిజనులకు పెంచిన 10% రిజర్వేషన్ లకీ రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చే చర్యలు చేపట్టాలి. 6. దేశవ్యాప్తంగా 15కోట్ల బంజారాల మాతృభాష అయిన గోర్బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలి. 7. గిరిజనుల ఉద్యోగులపై జరుగుతున్న ఉద్దేశపూర్వక దాడులు ఆపి, పదోన్నతుల్లో రిజర్వేషన్ అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణా నాయక్. జిల్లా అధ్యక్షులు. ధర్మసోత్ దశరథ్ నాయక్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్. పెనుబల్లి మండల అధ్యక్షులు పండు నాయక్. సీనియర్ నాయకులు రోశయ్య నాయక్ బీసీ నాయకుల బీరప్ప ధరావత్ రవి నాయక్ ధరావత్ నాగేంద్ర నాయక్. అర్జున్ నాయక్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రైతు బహిరంగ సభకు వైరా నుంచి భారీగా తరలిన సీపీఎం శ్రేణులు, రైతులు

- నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామగ్రామాన ప్రదర్శనలు..

- 3 వేల మందికి పైగా ప్రజల తరలింపు..

ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 15(అక్షరం న్యూస్)

వైరా: అఖిల భారత కిసాన్ సభ (ఏఐకెఎస్) జాతీయ 36వ మహాసభల సందర్భంగా ఆదివారం నల్లగొండలో నిర్వహించిన భారీ రైతు బహిరంగ సభకు వైరా నియోజకవర్గం నుంచి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.నియోజకవర్గంలోని వైరా పట్టణంతో పాటు, వైరా మండలం, కొణిజర్ల, కారేపల్లి, ఏన్కూర్, జూలూరుపాడు కామేపల్లి, మండలలా నుంచి వివిధ గ్రామాల్లో పార్టీ శ్రేణులు ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తూ సభకు బయలుదేరారు. బస్సులు, టాటా ఏసీలు, కార్ల ద్వారా నియోజకవర్గం వ్యాప్తంగా భారీ గా వేలాది మందికి పైగా రైతులు, ప్రజలను నల్లగొండ సభకు సమీకరించి తరలించారు.వైరా పట్టణంలో నిర్వహించిన ప్రదర్శనను సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబూని రైతు ఉద్యమానికి మద్దతుగా నినాదాలు చేస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, మచ్చా మణి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మల్లెంపాటి రామారావు, కొంగర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలిరావడం రైతు ఉద్యమం పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణకు నిదర్శనంగా నిలిచింది.



కుమ్మరులు రాజకీయంగా, ఆర్థికంగా చైతన్యవంతులు కావాలి..

తల్లాడలో కోలాహలంగా కుమ్మరుల ఉమ్మడి జిల్లా వన సమారాధన..

హాజరైన ఆ సంఘం ముఖ్య నేతలు..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 15 (అక్షరం న్యూస్)

ప్రస్తుత సమాజంలో కుమ్మరులు ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యవంతులు కావాలని ఆ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు సూచించారు. ఆదివారం కుమ్మరుల ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడి జిల్లా వనసమారాధన కార్యక్రమం జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకటనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయంగా మన సంఘానికి ప్రాతినిధ్యం లేదని, ఆ దిశగా ప్రతిఒక్కరూ అభివృద్ధి సాధించాలని సూచించారు. విద్య, ఉద్యోగాల్లో మంచి ప్రతిభ కనబరిచి ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని వెల్లడించారు. ఇతర కులాల వారు రాజకీయంగా ప్రాతినిధ్యం ఉండటం వల్లే వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని, మన సంఘం వారు కూడా ప్రస్తుత యుగంలో కాలానికి అనుగుణంగా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని కువైట్ లో ఉంటున్న కుమ్మర సంఘం ప్రముఖులు కొలిచలం పూర్ణచందర్రావు సహకారంతో నిర్వహించారు. అనంతరం పలు రంగాల్లో ప్రావీణ్యం సాధించిన విద్యార్థులను, రాజకీయ నాయకులను కేఎస్పి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి జ్ఞాపకాలను అందించారు. తొలుత ఆ సంఘం నేతలు, మహిళలు, చిన్నారులు కలివిడిగా ఒకరినొకరు పలకరించుకొని ఉత్సాహంగా సంహఫక్తీ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథం, మల్లెల వీరనారాయణ, తునుకు వేలాద్రి, దరిపల్లి ప్రవీణ్, దామెర కుమారస్వామి, పోలిబండ్ల రామకృష్ణ, గడిపల్లి వెంకటనారాయణ, గుమ్మడిదల సుబ్బారావు, కుదురుపాక నరసయ్య, విలాసాగరం అభిరామ్, కోడూరు వీరకృష్ణ, కోడూరు నాగేశ్వరరావు,కేఎస్పి బాధ్యులు, మహిళలు చిన్నారులు పాల్గొని కోలాహలంగా వనసమారాధన కార్యక్రమం జరుపుకున్నారు.



తల్లాడ లో ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

ఖమ్మం/తల్లాడ టౌన్ నవంబర్ 15 (అక్షరం న్యూస్)

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో అభివృద్ధి సంక్షేమం, వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టితో పనిచేస్తున్నారన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పార్టీలకతీతంగా రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి తుమ్మలకే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం దిశగా మంత్రి తుమ్మల అడుగులు వేస్తున్నారు అన్నారు. మంత్రి తుమ్మల ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, నాయకులు జక్కంపూడి కిషోర్, అన్నారుగూడెం మాజీ వి డి సి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, బీసీ సెల్ తల్లాడ మండల అధ్యక్షుడు కోడూరు రాము , తల్లాడ మండలం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ నిజాముద్దీన్, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటనారాయణ రెడ్డి , సర్పంచులు దీవెల వెంకటేశ్వరరావు, పొట్రూ శరత్ , కటికి కిరణ్ కుమార్, దేవరపల్లి శ్రీనివాసరావు, నరసింహారావు ఉప సర్పంచ్ రామకృష్ణ చారి , శ్రీనివాస్ రెడ్డి, వేమిశెట్టి నాగన్న, అన్నారుగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి రమేష్, మాజీ సర్పంచ్ ఆదూరి దాసురావు, ఆదూరి బాలకృష్ణ, తేలూరి బాలకృష్ణ, కొత్తపల్లి, శ్రీనివాసరావు ,పడాల రత్తయ్య, యుగంధర్, మొగునూరి ఏసోబు, పగిడిమల్లి వెంకట్ కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.



క్రీడా ప్రాంగణంలో పశుగ్రాసం సాగు.. యువతకు ఆటలెక్కడ?

- తుప్పపట్టిన సూచిక బోర్డు.. పట్టించుకోని అధికారులు
- నిర్వహణ లేక శిథిలావస్థకు చేరిన క్రీడా ప్రాంగణం
- ఆక్రమణలపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / నవంబర్ 15 / అక్షరం న్యూస్ :యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం నిర్లక్ష్యానికి గురవుతోంది. అశ్వారావుపేట నియోజకవర్గంలోని మారుతీనగర్ పరిధి గుర్రాలచెరువు ఆవాసంలో ఉన్న క్రీడా ప్రాంగణం ప్రస్తుతం పశుగ్రాసం సాగుకు వేదికగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువత క్రీడలు ఆడుకోవాల్సిన మైదానంలో గడ్డి సాగు చేస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిర్వహణ లేక.. ఆక్రమణలకు అవకాశం!

ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణానికి సరైన నిర్వహణ లేకపోవడంతో మైదానం నిరుపయోగంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డు సైతం తుప్పుపట్టి శిథిలావస్థకు చేరుకుంది. ఇదే అదునుగా కొందరు వ్యక్తులు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి పశుగ్రాసం సాగు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

యువతకు మైదానం అందుబాటులోకి తేవాలి!

గ్రామీణ యువత క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాంగణం నిరుపయోగంగా మారడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, మైదానాన్ని శుభ్రం చేసి క్రీడలకు అనువుగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా క్రీడా ప్రాంగణాన్ని యువతకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పర్యటన.. పెన్షన్లు, కుట్టు మిషన్ల పంపిణీ



కామా రెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 15/అక్షరం న్యూస్: ఎమ్మెల్యే మదన్ మోహన్ సోమ వారం ఎల్లారెడ్డినియోజ క వర్గంలో పలు కార్య క్రమాల్లో పాల్గొన నున్నారు. మధ్యా హ్నం 12:30 గంటలకు లింగం పేటలోని జీపీఎస్ఆర్ గా ర్డెన్స్‌లో లింగంపేట, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల కు సంబంధించిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు.అనంతరం సాయంత్రం 4:30 గంటల కు ఎల్లారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ని యోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన మైనారిటీ ల బ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంనిర్వహిం చనున్నారు.

పుట్టువెంట్రుకల వేడుకకు హాజరైన నాయకులు

- చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాం క్షలు తెలిపిన నేతలు.

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 15/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సోనీ ప్రకాష్ కుమార్తె పుట్టు వెంట్రుకల దావత్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఎల్లా రెడ్డిమం డ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబాతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామా ల ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి,సోనీ ప్రకాష్ కుటుం బ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారి ఆ యురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రా మాల సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరె క్టర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అశ్వారావుపేటను ముంచెత్తుతున్న వరద..

కనుమరుగవుతున్న చెరువులే కారణమా?

- ఒకప్పుడు నీటి నిల్వలకు ఆధారమైన చెరువులు నేడు కనుమరుగు
- మంగళకుంట పూర్తిగా మాయం.. దొంతికుంట, కోనేటి చెరువులకు కబ్జాల సెగ
- చెరువుల విస్తీర్ణం తగ్గడంతో పట్టణంలోకి వరద నీరు.. భారీగా ఆస్తి నష్టం

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / నవంబర్ 15 / అక్షరం న్యూస్ : తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు అశ్వారావుపేట పట్టణాన్ని ముంచెత్తాయి. అయితే ఈ ముంపునకు కేవలం భారీ వర్షాలే కారణమా? లేక ఒకప్పుడు పట్టణానికి వరద రక్షణగా నిలిచిన చెరువులు కనుమరుగవుతుండటమూ ప్రధాన కారణమా? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. గతంలో వర్షపు నీటిని ఒడిసిపట్టి నిల్వ చేసుకునే చెరువులు నేడు ఆక్రమణలు, నిర్లక్ష్యంతో తమ ఉనికిని కోల్పోతుండటంతో వరద నీరు వెళ్లేందుకు సరైన మార్గం లేక పట్టణంలోకి ప్రవహిస్తోందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

కనుమరుగైన చెరువులు.. ముంపునకు దారులు!

ఒకప్పుడు అశ్వారావుపేటలో ఉన్న చెరువులు నేడు ఒక్కొక్కటిగా కనుమరుగవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళకుంట చెరువు పూర్తిగా కనుమరుగైందని, దొంతికుంట చెరువు సగానికి పైగా కబ్జాకు గురైందని, కోనేటి చెరువు సైతం తన అసలు సరిహద్దులను కోల్పోయిందని చెబుతున్నారు. చెరువుల విస్తీర్ణం తగ్గిపోవడం, నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతినడంతో వర్షపు నీరు నిల్వ ఉండే అవకాశం లేకుండా పోయిందని, ఫలితంగా భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరు నేరుగా పట్టణంలోకి ప్రవహిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



చెరువులే లేకుంటే వరద నీటికి దారి ఏది?

గతంలో చెరువులు వర్షపు నీటిని నిల్వ చేసుకునే సహజ వనరులుగా ఉండేవి. ప్రస్తుతం వాటి ఉనికే ప్రశ్నార్థకంగా మారడంతో పట్టణం ముంపు సమస్యను ఎదుర్కొంటోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. చెరువుల ఆక్రమణలు, కుదించుకుపోయిన నీటి మార్గాలపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

రహదారులు ధ్వంసం.. రైతులకు తీవ్ర నష్టం!

మురుసు తుఫాన్ కారణంగా నియోజకవర్గంలోని పలు చెరువుల కట్టలు తెగిపోవడంతో పంట పొలాలు నీటమునిగాయి. ప్రధాన రహదారులతో పాటు గ్రామీణ రహదారులు ధ్వంసమయ్యాయి. రోడ్లపై భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గవ్యాప్తంగా కోట్లాది రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా.

ఇప్పటికైనా చెరువులను కాపాడాలి!

అధికారులు చెరువుల పాత రికార్డులు, అసలు విస్తీర్ణం, ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆక్రమణలను తొలగించి చెరువులను పునరుద్ధరించడంతో పాటు వరద నీటి ప్రవాహ మార్గాలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే ప్రతి భారీ వర్షానికి అశ్వారావుపేట పట్టణం ముంపు ముప్పును ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ కూలి మృతి

- తండ్రి కళ్లను దానం చేసిన భార్య, ఇద్దరు కుమార్తెలు
- కొడుకు లేడనే లోటును తీర్చుతూ తండ్రి అంత్యక్రియలు నిర్వహించిన చిన్నకూతురు

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కన్నతండ్రి మరణంతో ఆ ఇద్దరు కుమార్తెలు గుండెలు పగిలేలా రోదించాయి. భర్త మరణంతో భార్య కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోయిన ఆ బాధలోనూ వారు తీసుకున్న నిర్ణయం ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపనుంది. పుట్టెడు దుఃఖాన్ని దిగమింగి తండ్రి నేత్రాలను దానం చేసి మానవత్వాన్ని చాటారు. అంతేకాదు.. కొడుకులు లేరనే లోటును తీర్చుతూ తండ్రి అంత్యక్రియలను చిన్నకుమార్తె స్వయంగా నిర్వహించి ఆదర్శంగా నిలిచింది. ఈ హృదయాన్ని కదిలించే ఘటన పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగారం గ్రామంలో చోటుచేసుకుంది.

ప్రమాదంలో మృత్యువాత...

గ్రామానికి చెందిన గడ్డం మల్లయ్య (45) వ్యవసాయ కూలిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. శనివారం గ్రామంలో రోడ్డు దాటుతుండగా ఓ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. దీంతో భార్య దేవమ్మ, కుమార్తెలు రవళి, లక్ష్మీ ప్రసన్న శోకసంద్రంలో మునిగిపోయారు.



విషాదంలోనూ గొప్ప నిర్ణయం...

తండ్రి మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబం.. ఆయన మరణించినా మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే గొప్ప ఆలోచన చేసింది. మల్లయ్య నేత్రాలను దానం చేసేందుకు భార్య దేవమ్మ, కుమార్తెలు ముందు కొచ్చారు. వారి అంగీకారంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ నేత్రదానం ద్వారా మరో ఇద్దరు అంధులకు చూపు పొందే అవకాశం కలగనుంది. తండ్రి తమకు దూరమైనా.. ఆయన కళ్లతో మరికొందరు ఈ ప్రపంచాన్ని చూడాలన్న కుమార్తెల ఆలోచన పలువురిని కదిలించింది.

కొడుకు లేడనే లోటును తీర్చిన కూతురు...

మల్లయ్యకు కుమారులు లేరు. అయినప్పటికీ ఆ లోటు తమకు అడ్డంకి కాదని కుమార్తెలు నిరూపించారు. తండ్రి అంత్యక్రియలను నిర్వహించేందుకు ముందుకొచ్చారు. చిన్నకుమార్తె లక్ష్మీ ప్రసన్న తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించి కొడుకులు లేరనే లోటును తీర్చింది. ఒకవైపు తండ్రిని కోల్పోయిన బాధ.. మరోవైపు ఆయనకు అంతిమ వీడ్కోలు పలుకుతున్న క్షణాలు.. అక్కడున్న వారందరినీ కంటతడి పెట్టించాయి.

తమ కుటుంబంలో తీరని విషాదం నెలకొన్నప్పటికీ, తండ్రి నేత్రదానానికి అంగీకరించిన భార్య దేవమ్మ, కుమార్తెలు రవళి, లక్ష్మీ ప్రసన్న, సోదరుడు చిన్న మల్లయ్యను గ్రామపెద్దలు, సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందించారు. మల్లయ్య మరణంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రక్తదానంతో మానవత్వాన్ని చాటిన ఓరుగంటి మల్లేష్

- ప్రతి సంవత్సరం నాలుగుసార్లురక్తదానం.. యువతకు ఆదర్శం.



కామా రెడ్డి జిల్లా/ఎఎల్లారెడ్డి/నవంబర్ 15/అక్షరం న్యూస్: ఆపదలో ఉన్న వ్యక్తికి స కాలంలో రక్తదానం చేసి ఓరు గంటి మల్లే ష్ మానవత్వాన్ని చాటుకున్నారు.కామా రె డ్డి జిల్లా కేంద్రానికి చెందిన రాజు(32)కు హైదరాబాద్‌లో ని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో శస్త్రచికిత్స నిమిత్తం అత్యవ సరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమైంది.ఈ విష యం తెలుసుకున్న మల్లేష్ వెంటనే స్పం దించి సకాలంలో రక్త దానం చేసి ఆపద లో ఉన్న వ్యక్తికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్ట ర్ బాలు ఓరుగంటి మల్లేష్‌ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.రక్తసంబంధం లేక పోయినా తోటి మనిషి ప్రాణాలను కాపాడాలనే సంక ల్పంతో ఎంత దూరమైనా వెళ్లి రక్తదానం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ప్రతి సంవత్సరంనాలు4సా ర్లు రక్తదానం చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నా రని ప్రశంసించారు.యువత రక్తదానంపై ఉన్న అపోహ లను విడనాడి స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకురా వాలని డాక్టర్ బాలు పిలుపునిచ్చారు. అత్యవసర సమ యాల్లో రక్తదానం చేయడానికి ఆసక్తి ఉన్నవారు94928 74006 నంబర్‌కు తమ వివరాలను తెలియజేయాలని కోరారు.

అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ప్రత్యేక పూజలు



ఖమ్మం జిల్లా /మధిర /నవంబర్ 15 /అక్షరం న్యూస్ :-మధిర పట్టణం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ రాముడిని దర్శించుకున్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయం ఆలయ చైర్మన్ వంగవేటి రాజశేఖర్ కమిటీ సభ్యులు మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మధిర పట్టణంలో నవ శకం 100వ వైద్య శిబిరాన్ని ప్రారంబించిన డాక్టర్ కోటా రాంబాబు



ఖమ్మం జిల్లా /మధిర/నవంబర్ 15/అక్షరం న్యూస్ :-నవ శకం 100వ వైద్య శిబిరం ఆదివారం మధిర పట్టణంలో తెళ్ళ వసంతయ్య మెమోరియల్ ప్రభుత్వ పాఠశాల నందు నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. 100 వైద్య శిబిరాలు పూర్తయిన సందర్భంగా మొండితోక జయకర్, మొండితోక సుధాకర్, దోమల సామేలు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న పెద్దలు పాల్గొన్నారు.

కర్నాటి వారి ఆత్మీయ కలయికను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

- కుటుంబ సభ్యుల ఆత్మీయత, అనుబంధాలు మరువలేనివి --
- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు.



ఖమ్మం జిల్లా/ మధిర/నవంబర్ 15/అక్షరం న్యూస్:-కర్నాటి వారి ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేసినందుకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో, విదేశాల్లో స్థిరపడిన కర్నాటి కుటుంబానికి చెందిన సోదర,సోదరీమణులందరూ ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ,కొత్త పరిచయాలు ఏర్పరచుకుంటూ కుటుంబ బంధాలు,అనుబంధాలు మరింత బలోపేతం అయ్యాయని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పెద్దలు,మహిళలు, యువత,ఆడపడుచులు, చిన్నారులు,వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు మరిన్ని నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.

ధాన్యం కొనుగోళ్లపై రైతులకు అవగాహన కల్పించిన పీ ఏసీఎస్ ప్రతినిధులు

- నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేం ద్రాలకు తీసుకురావాలి.
- సొసైటీ కార్యదర్శి: విశ్వనాథం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 15/అక్షరం న్యూస్: పీఏసీఎస్ ఎల్లారెడ్డినం ఘం పరిధిలోని గండి మాసాన్‌పే ట్, భి క్కనూర్,అడవిలింగాల్ గ్రామాల్లో ఏర్పా టు చేసి న పీపీసీ ధాన్యం కొనుగోలు కేం ద్రాలను సంఘం కార్యద ర్శి ఎం.విశ్వనాథం,మాజీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, స్థానిక కౌన్సిలర్ హట్కరి చంద్రయ్య తో కలిసి ఆదివారం సంద ర్శించారు.ఈ సందర్భం గా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతులతో వారు మాట్లాడి కొ నుగోలు ప్రక్రియపై వివరించారు. రై తులు ధాన్యాన్ని నా ణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రం చేసి,చెత్త, తా లు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలనిసూ చించారు.ఏఈఓ నుంచి నాణ్యత ధ్రువీకరణ పత్రం పొం దిన అనంత రమే ధాన్యం తూకం వేయడం జరుగుతుం దని తెలిపారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యంలో చెత్త, తాలు పట్టే ప్రక్రియ లేకుండా కొనుగోలు చేయాల ని కోరారు. దీనిపై స్పందించిన పీఏసీఎస్ ప్రతి నిధులు నాణ్యత ప్రమాణాలకుఅను గుణంగాధాన్యా న్ని సిద్ధం చేసి,తీసుకువ స్తే కొనుగోలు చేసేందుకు తా ము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో శ్రవణ్ కుమార్, వహాబుద్దీన్, మాజీ సొసైటీ చైర్మన్ ఎం.ఏ. ముఖిద్, వినోద్ రెడ్డి,సాయిరెడ్డి, సెంటర్ఇంచార్జ్ ప్రభాకర్ దాస్, రాధాకిషన్, శంకర్ తదితరులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కాకా కుటుంబం నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమిలేదు

- గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు.
- బి.ఆర్.ఎస్ నాయకుడు మద్ది శంకర్



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, నవంబర్ 15/అక్షరం న్యూస్ -:
గత 60 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజల ఓట్లతో ఎన్నో పదవులు అనుభవించి ఎన్నో వేల కోట్ల వ్యాపారాలకు ఎదిగిన గడ్డం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరిచిందని బి.ఆర్.ఎస్ నాయకులు మద్ది శంకర్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఈ ప్రాంత యువతకు 45 వేల ఉద్యోగాలు, 3 స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, సెరమిక్ ఇండస్ట్రీ, మైనింగ్ యూనివర్సిటీ, సింగరేణిలో కొత్త భూగర్భాగనులు, మందమర్రిలో 100 పడకల ఆసుపత్రినీ ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో గెలిచారని అన్నారు. ఎన్నో హామీలు ఇచ్చి ఇవాళ ఏ ఒక్క దాన్ని కూడా ఈ ప్రాంతంలో నెరవేర్చలేదన్నారు. మీ వల్ల ఈ ప్రాంతంలో ఏ ఒక్కరు కూడా, రాజకీయంగా కానీ, ఆర్థికంగా కానీ బాగుపడ్డదిలేదనీ అన్నారు. నేను దళితబంధు కోసం పార్టీ మారిన అన్నవాళ్ళు ఒక కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడి ఫంక్షన్ హాల్ కూల్చివేయమని, హౌండ్వేర్ చేసుకోమని హైకోర్టు ఆర్డర్ ఇచ్చినా దానిమీద ఎటువంటి యాక్షన్ లేదన్నారు. కానీ ఒక దళితుడు నివాసం ఉండే సింగరేణి క్వార్టర్ మాత్రం బలవంతంగా కాళీ చేపిస్తారనీ ఇదేనా నీ సంస్కారం అని అన్నారు. ఈసమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులు కనకం రవీందర్,దాసరి రాజనర్సు, బండ రవి, ముల్కల రమేష్, మొగురం శ్రీనివాస్‌శనిగారపు అరుణ్ లు పాల్గొన్నారు.

శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయ చైర్మన్‌గా కుర్ర శ్రీకాంత్ గౌడ్ ఎన్నిక!

- అధ్యక్షుడుగా కందగట్ల గణేష్ ఎన్నిక.



మేడ్చల్ మల్కాజిగిరి / మేడిపల్లి / నవంబర్ 15 / అక్షరం న్యూస్ -:
పిర్జాదిగూడ డివిజన్ పరిధిలోని న్యూ శ్రీరామ్ నగర్ కాలనీలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. ఈ ఎన్నికల్లో ఆలయ చైర్మన్‌గా మాజీ ఎంపీటీసీ కుర్ర శ్రీకాంత్ గౌడ్ ఆలయ అధ్యక్షుడిగా కందగట్ల గణేశ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్‌గా ఎన్నికైన కుర్ర శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.... తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలు అప్పగించిన ఆలయ కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు, భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్ కుర్ర శ్రీకాంత్ గౌడ్,అధ్యక్షుడు కందగట్ల గణేష్ కు కాలనీవాసులు, భక్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పార్వతీ నగర్‌లో కీలక పరిణామం..

- ప్రత్యేక కాలనీగా విడిపోయేందుకు గల్లీల ప్రజల నిర్ణయం!
- కొత్త కాలనీ కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు..
- త్వరలోనే నూతన కాలనీ పేరుపై అధికారిక నిర్ణయం!



మేడ్చల్ మల్కాజిగిరి / మేడిపల్లి / నవంబర్ 15 / అక్షరం న్యూస్ -:
బోడుప్పల్ సర్కిల్, ఫిర్జాదిగూడ డివిజన్ పరిధిలోని పార్వతీ నగర్ కాలనీలో ఆదివారం కీలక పరిణామం చోటుచేసుకుంది, ఇప్పటివరకు పార్వతీ నగర్ పరిధిలో కొనసాగుతున్న మినీ ట్యాంక్ బండ్ ప్రక్కన ఉన్న కొన్ని గల్లీల ప్రజలు ప్రత్యేకంగా విడిపోయి కొత్త కాలనీగా ఏర్పడాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.ఈ మేరకు ఆయా గల్లీల ప్రజలు ప్రత్యేక కాలనీ కమిటీని ఏర్పాటు చేసుకునేందుకు సమాయత్తమవుతున్నారు. అంతేకాకుండా, నూతన కాలనీకి ప్రత్యేక పేరును ఖరారు చేసేందుకు స్థానికులు కసరత్తు చేస్తున్నారు.త్వరలోనే కాలనీ ప్రజలందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కొత్త కాలనీ పేరును ఖరారు చేయనున్నారు.పార్వతీ నగర్ నుంచి ప్రత్యేక కాలనీ ఆవిర్భావం దిశగా సాగుతున్న ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

నూతన ఎసిబి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎసిబి డీఎస్పీ వై రమేష్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 15 (అక్షరం న్యూస్)
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ కార్యాలయం ఖమ్మంలోని విడోస్ కాలనీ నుండి పాత మున్సిపాలిటీ ఆఫీసులోకి నూతన కార్యాలయాన్ని ఆదివారం ఏసిబి డిఎస్పీ వై.రమేష్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసీబీ పట్ల ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని అనేక అవగాహన ప్రభుత్వ కార్యాలయంలో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఏదైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు అందించాలని ఆయన సూచించారు.వివరాలు గోప్యంగా ఉస్తామని అవినీతి అక్రమాల అరికట్టడంలో ప్రజలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించినతల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు. ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి.....



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 15(అక్షరం న్యూస్)
ఖమ్మం సాయిరాం మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో తల్లాడ జిల్లా
పరిషత్ హైస్కూల్లో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అన్ని రకముల దీర్ఘకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.జంగాల రాజేశ్వర్రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా, సాయి రామ్ హాస్పిటల్స్ వారు డా. సునీల్ కుమార్ జంగాలఎండి.డిఎం , సాయిరామ్ హాస్పిటల్, ఎం డి మరియు డా. స్వాతి జంగాలఎంబిఎస్ డి. డిఐఏబీ,1. డా. ప్రశాంతి, 2. డా. రామ్,జంగాల రాజేశ్వర్రావు సేవ్ యువర్ లివర్. ఫౌండేషన్ డైరెక్టర్ సామ్యూల్ గెడ్డం, మరియు, నర్సులు, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ స్టాఫ్ ఈ ఉచిత వైద్య శిబిరానికిహాజరైయ్యారు.ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్. ఉప సర్పంచ్.....ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి నాగేశ్వరరావు ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మిరెడ్డి రైతు సంఘ నాయకులు గుంటిపల్లి వెంకటయ్య సరికొండ శ్రీనివాసరాజు గొడుగునూరి లక్ష్మీరెడ్డి జంగాల రాజేశ్వర్రావు సేవ్ యువర్ లివర్. ఫౌండేషన్ డైరెక్టర్ సామ్యూల్ గెడ్డం, మరియు, నర్సులు, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ స్టాఫ్ ఈ ఉచిత వైద్య శిబిరానికిహాజరైయ్యారు.

రక్తసిక్తమైన N H-167.. లారీ--బైక్ ఢీ.. భర్త మృతి, భార్యకు తీవ్ర గాయాలు..



సూర్యాపేట /గరిడేపల్లి /నవంబర్ 15: అక్షరం న్యూస్
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట సమీపంలోని చీఎ-167పై ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో హుజూర్‌నగర్‌కు చెందిన షేక్ నజీర్ అక్కడికక్కడే మృతి చెందగా, ఆయన భార్య హుస్సేన్ బీ తీవ్రంగా గాయపడింది.దంపతులు బైక్‌పై కల్లేపల్లి మైసమ్మ ఆలయం వద్ద వంట పని ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా ఎదురుగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నజీర్ మృతి చెందగా, గాయపడిన హుస్సేన్ బీని చికిత్స నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. నజీర్ వంట మాస్టర్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది.సమాచారం అందుకున్న గరిడేపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఎస్సై శ్రీకాంత్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో కుటుంబంలో విషాదం నెలకొంది.

మద్నూర్ మండలాన్ని నిజామాబాద్ జిల్లాలో కలపాలి!

- జిల్లా కేంద్రానికి 110 కిలోమీటర్ల ప్రయాణంతో ప్రజలకు ఇబ్బందులు.. నిజామాబాద్ కేవలం 70 కిలోమీటర్ల దూరంలోనే ఉందని వినతి
- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుకు మద్నూర్ ప్రజల విజ్ఞప్తి



మద్నూర్ / నవంబర్ 15 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండలాన్ని కామారెడ్డి జిల్లా నుంచి నిజామాబాద్ జిల్లాలో కలపాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం మద్నూర్ మండల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 110 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని, అదే నిజామాబాద్ నగరం కేవలం 70 కిలోమీటర్ల దూరంలోనే ఉందని ప్రజలు తమ సమస్యను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావును కలిసి మద్నూర్ మండల ప్రజలు తమ అభ్యర్థనను వినతిపత్రం రూపంలో అందజేశారు. మద్నూర్ మండలాన్ని నిజామాబాద్ జిల్లాలో కలిపితే ప్రజలకు పరిపాలనా పరమైన పనులు, ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన సేవలు పొందడం మరింత సులభతరం అవుతుందని వారు వివరించారు. ప్రస్తుతం కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ఎక్కువ సమయం, ప్రయాణ ఖర్చులు వెచ్చించాల్సి వస్తోందని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, రైతులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రం భౌగోళికంగా దగ్గరగా ఉండటంతో మద్నూర్ మండలాన్ని నిజామాబాద్ జిల్లాలో విలీనం చేయడం ద్వారా ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తమ సమస్యకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావును కోరారు. మద్నూర్ మండల ప్రజల చిరకాల డిమాండ్‌పై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన..

- పలు శుభ కార్యక్రమాలకు హాజరు..



ఖమ్మం/ నవంబర్ 15 (అక్షరం న్యూస్)

ఖమ్మం రూరల్: రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. తొలుత ఉదయం కూసుమంచి మండలం నేలపట్ల గ్రామంలో శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి పోతురాజు దేవాలయ విగ్రహం యంత్ర ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరై.. యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మ రూరల్ మండలం రెడ్డిపల్లిలో వేర్వేరు ఫంక్షన్ హాల్ లలో నిర్వహించిన.. ఇటికాల భాస్కర్ కుమారుడి వివాహ వేడుకకు, ఖమ్మం రూరల్ మండలం కస్నాతండాకు చెందిన అవిరేణి రవి (లేటు) కుమారుడి వివాహానికి, ఏఆర్ ఫంక్షన్ హాల్లో కడారి వారి వివాహ వేడుకకు వెళ్లి.. ఆశీర్వదించారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన సమ్మెట శేఖర్ కుమారుడి వివాహ వేడుకకు, ఖమ్మంలో సీనియర్ పాత్రికేయులు మైసా పాపారావు కుమార్తె వివాహ వేడుకకు, గాంధీచౌక్ వాస్తవ్యులు దేవరశెట్టి రామారావు కుమారుడి పెళ్లి వేడుకకు, అలాగే నగరంలో వేముల లక్ష్మణరావు కుమార్తె వివాహ వేడుకకు, ఖమ్మంలో మాజీ కార్పొరేటర్ నాగుల్ మీరా ఇంట్లో ఓ శుభ కార్యక్రమానికి వెళ్లి..హోటల్ అశోక లో జరిగిన వేడుకకు వెళ్లి ఆశీర్వదించారు. నూతన వస్త్రాలు అందించి దీవించారు. ఆయా కార్యక్రమాల్లో ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, పలువురు సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శీనన్న పై అభిమానం ఉప్పొంగింది..బైక్ ర్యాలీ హోరెత్తింది..

- గొల్లగూడెం నుంచి ఖమ్మం వరకు..పొంగులేటి శీనన్నకు జన నీరాజనం..
- వేలాది బైకులతో కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీ..
- జై కాంగ్రెస్.. జై ఇందిరమ్మ ఇళ్ల శీనన్న నినాదాలతో మార్మోగిన రహదారులు..



ఖమ్మం/నవంబర్ 15 (అక్షరం న్యూస్)

ఖమ్మం: అన్నపై అభిమానం ఉప్పొంగింది.

. బైకుల జోరు హోరెత్తింది.. కాంగ్రెస్ పార్టీ జెండాలు రెపరెపలాడాయి.. జై కాంగ్రెస్.. జై ఇందిరమ్మ ఇళ్ల శీనన్న నినాదాలతో రహదారులు మార్మోగాయి. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి... పాలేరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల సంతోషం, హర్షం వ్యక్తం చేస్తూ.. ఆదివారం రాత్రి ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పండగ వాతావరణం నెలకొంది. గొల్లగూడెం నుంచి ఖమ్మం నగరంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ వరకు వేలాది బైకులతో కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నాయి. తిరుమలాయపాలెం మండలం మీదుగా వస్తున్న మంత్రి పొంగులేటికి గొల్లగూడెం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి వేలాది బైకుల ర్యాలీ.. నినాదాల హోరుతో ముందుకు సాగింది. దారిపొడవునా పార్టీ శ్రేణుల ఉత్సాహం, అభిమానుల కోలాహలం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యకర్తల అభిమానం చూసి మంత్రి సైతం కారు రూఫ్‌టాప్‌పైకి చేరుకుని చేతులు ఊపుతూ అభివాదం చేశారు. వారి ఉత్సాహాన్ని మరింత పెంచుతూ ముందుకు సాగారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా 968 మందికి ప్రభుత్వం చేయూత పథకం కింద పింఛన్లు మంజూరు చేసింది. అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసేందుకు మంత్రి పొంగులేటి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దులగా చేసుకుని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఓవైపు పింఛన్ల మంజూరుతో లబ్ధిదారుల ఇళ్లలో ఆనందం.. మరోవైపు వేలాది బైకుల ర్యాలీతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం.. వెరసి మంత్రి పర్యటన ఏదులాపురంలో సందడి నింపింది. ఈ కార్యక్రమంలో..:లి మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ బాబు, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కిషోర్ నాయక్, డివిజన్ల అధ్యక్షులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కాంతారావు



మద్నూర్ / నవంబర్ 15 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

డోంగ్లీ మండల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా మరింత భరోసా కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. ఆదివారం డోంగ్లీ మండల కేంద్రంలో నిర్వహించిన చేయూత ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మైనారిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్ లాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోంగ్లీ మండలానికి మంజూరైన 284 చేయూత ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలతో పాటు, 55 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కాంతారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు, ప్రజలు కార్యక్రమానికి హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

వికలాంగ బాలుడి వద్దకు వెళ్లి పెన్షన్ పత్రం అందజేత

ఈ కార్యక్రమంలో మానవీయతకు అద్దం పట్టే సంఘటన చోటుచేసుకుంది. వీల్‌చైర్‌పై కార్యక్రమానికి వచ్చిన ఓ వికలాంగ బాలుడిని గమనించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు స్వయంగా అతని వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి, పెన్షన్ మంజూరు పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే చూపిన ప్రత్యేక చొరవకు ఆ బాలుడు కృతజ్ఞతలు తెలపడంతో అక్కడున్నవారు అభినందించారు.

ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజానాన్ దేశాయి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని అన్నారు. డోంగ్లీ మండలానికి 284 చేయూత పెన్షన్లు మంజూరు కావడం సంతోషకరమని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, జిల్లా మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్ లాలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజనాన్ దేశాయి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బాచవార్ లక్ష్మణ్ పటేల్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డోంగ్లీ సర్పంచ్ రేఖ శివాజీ పటేల్ భోసలే, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ యునుస్ పటేల్, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన నారాయణపురం..

- అచ్చిరెడ్డి--అరుణ దంపతుల కుమారుడు మణికంఠ ఆధ్వర్యంలో మహా పడిపూజ
- కన్నుల పండువగా హోమగుండం..
- 700 మందికి పైగా అయ్యప్ప స్వాముల హాజరు.



ఖమ్మం/తల్లాడ నవంబర్ 15 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో రెడ్డం వెంకటరెడ్డి, పద్మావతి దంపతుల కుమారుడు అచ్చిరెడ్డి, అరుణ దంపతుల కుమారుడు మణికంఠ స్వామి ఆధ్వర్యంలో శనివారం రాత్రి మహా పడిపూజ, హోమగుండం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణ, భక్తిగీతాలు, గురుస్వాముల శరణుఘోషలతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తల్లాడ మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు 700 మందికి పైగా అయ్యప్ప స్వాములు తరలిరావడంతో నారాయణపురం పండుగ వాతావరణాన్ని తలపించింది.

భక్తి పారవశ్యంలో మహా పడిపూజ

మణికంఠ శర్మ అయ్యగారి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేకంగా హోమగుండం ఏర్పాటు చేసి పూజలు జరిపారు. ఈలప్రోలు లాలయ్య గురుస్వామి ఆలపించిన అయ్యప్ప భక్తిగీతాలు, భజనలతో ప్రాంగణ మంతా హోరెత్తింది. స్వాముల శరణుఘోషలతో ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంలో మునిగి పోయింది. శబరిమల క్షేత్రానికి వెళ్లలేని సామాన్య భక్తులకు సైతం అయ్యప్ప స్వామికి పంచామృతాలతో ఘనంగా అభిషేకం చేసుకునే అవకాశం కల్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాక్షాత్తూ అయ్యప్ప స్వామి 18 మెట్ల నుంచి దిగి వచ్చి భక్తులకు దర్శనమిస్తున్న అనుభూతిని కలిగించేలా పడిపూజ వేడుక కన్నుల పండువగా సాగింది.

700 మందికి పైగా అయ్యప్ప స్వాముల రాక

తల్లాడ మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల రాకతో నారాయణపురం గ్రామం అయ్యప్ప శరణుఘోషలతో మార్మోగింది. గ్రామస్తులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొని మహా పడిపూజ మహోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పెరిక నాగేశ్వర రావు, నాయకులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, వేమిరెడ్డి క్రిష్ణ రెడ్డి, దుగ్గిదేవర వెంకట లాల్, సరికొండ శ్రీనివాసరాజు, గురు స్వాములు బాలయ్య స్వామి, ధూపాటి నరేష్ రాజు స్వామి, కొమ్మినేని రామయ్య స్వామి, భక్తులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్‌లో వండిన అన్నం ఆరోగ్యానికి మంచిది కాదా.. నిపుణులు ఏమంటున్నారు..?

మనకు వరి అన్నమే ప్రధానమైన ఆహారం. దేశంలోని చాలా ప్రాంతాల్లో వరి అన్నాన్ని ఆహారంగా తీసుకుంటారు. అయితే సాధారణ పద్ధతిలో కాకుండా ఇప్పుడు ఎక్కువగా ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ (జుశ్రీవషీతీఱష =ఱషవ షశీశీషవతీ) లో వంట చేస్తున్నారు. సులువైన పద్ధతి కావడంతో ఎక్కువ మంది ఈ పద్ధతినే ఫాలో అవుతున్నారు. అయితే ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్‌లో వండిన అన్నం ఆరోగ్యానికి మంచిది కాదనే వాదన ఈ మధ్య బలంగా వినిపిస్తున్నది. దీనివల్ల రకరకాల అనారోగ్య సమస్యలు వస్తాయని కొందరు అంటున్నారు.

అయితే ఆరోగ్య నిపుణులు మాత్రం అలాంటిదేం లేదని చెబుతున్నారు. అనారోగ్య సమస్యలు వస్తాయనే వాదనను కొట్టిపారేస్తున్నారు. పైగా ప్రెషర్‌తో ఉడకడంవల్ల అన్నం రుచిగా ఉంటుందని చెబుతున్నారు. కుక్కర్‌లో వండిన అన్నంలో పిండి పదార్థం తొలగిపోవడంవల్ల ఫ్యాట్ కంటెంట్ కూడా తక్కువగా ఉంటుందని అంటున్నారు. ఫ్యాట్ కంటెంట్ తగ్గడంవల్ల ఊబకాయం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుందని చెబుతున్నారు. రైస్ కుక్కర్‌లో అన్నంతో ప్రయోజనమే తప్ప నష్టం లేదని స్పష్టం చేస్తున్నారు.

ప్రయోజనాలు..

రైస్ కుక్కర్‌లో వండిన అన్న బాగా ఉడకడంవల్ల సులువుగా జీర్ణమవుతుంది.

పైగా అన్నంలో ప్రోటీన్‌లు, పిండి పదార్థాలు, ఫైబర్ లాంటి స్థూల పోషకాలు ఉంటాయి.

ఆపదలో ఆపన్నహస్తం.. ప్రమాద బాధితులకు అండగా నిలిచిన డాక్టర్ నికితా

- మానవత్వంతో స్పందించి క్షతగాత్రులను బీదర్ ఆసుప త్రికి తరలించడంలో సహకారం.



సంగారెడ్డి జిల్లా / న్యాల్కల్, నవంబర్ 15 (అక్షరం న్యూస్): ఆపదలో ఉన్నవారికి సాయం చేయడమే నిజ మైన మానవత్వమని చాటుతూ డాక్టర్ నికితా ప్రమాద బాధితులకు అండగా నిలిచారు. న్యాల్కల్ మండలపరి ధిలోని హుమ్నాబాద్ నుంచి కాకి జన్వాడకు వెళ్లేమార్గం లో చాకలి భోజయ్య, న్యాల్కల్‌కు చెందిన అంజయ్య ప్ర యాణిస్తున్న బైక్‌ల మధ్య ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరూ గాయపడ్డారు.ప్రమాదాన్ని గుర్తిం చిన తోర్నాల్ గ్రామ మాజీ సర్పంచ్ ఆర్. శివలింగప్ప, బీ జేపీ మనూర్ మండల అధ్యక్షుడు చంద్రకళ నిజానందరె డ్డి పాటిల్ వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టా రు. ఇదే సమయంలో ముంగి గ్రామంలో వివాహ కార్యక్ర మానికి వెళ్తున్న సిర్గాపూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ నికితా ప్రమాద స్థలానికి చేరు కున్నారు.క్షతగాత్రుల పరిస్థితిని గమనించిన ఆమె మా నవతా దృక్పథంతో వెంటనే స్పందించి వారికి సహాయం అందించడంతో పాటు, మెరుగైన వైద్యం కోసం బీదర్‌లో ని మల్లికార్జున జీబీ ఆసుపత్రికి తరలించేందుకు సహక రించారు.సత్యసాయి ట్రస్ట్ అధ్యక్షుడు, తన తండ్రి శంక రప్ప టీచర్ నుంచి సేవా స్ఫూర్తిని అందిపుచ్చుకున్న డా క్టర్ నికితా ఆపద సమయంలో బాధితులకు అండగా ని లిచి పలువురి ప్రశంసలు అందుకున్నారు. విధి నిర్వహ ణతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తించి సేవా భావంతో స్పందించిన ఆమెను స్థానికులు అభినందిం చారు.అదేవిధంగా ప్రమాద సమయంలో ముందుగా స్పందించి బాధితులకు సహాయం అందించిన మాజీ స ర్పంచ్ ఆర్. శివలింగప్ప, బీజేపీ మనూర్ మండల అధ్య క్షుడు చంద్రకళ నిజానందరెడ్డి పాటిల్‌ను పలువురు అ భినందించారు.

సౌధ కంపెనీ నియంతృత్వ వైఖరి సరైంది కాదు

- ఓసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 15 / అక్షరం న్యూస్ –: సౌధ కంపెనీ సింగరేణి ఓసీ కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న నియంతృత్వ వైఖరి సరైంది కాదని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు.ఆదివారం ఓబీ కార్మికుల 6వ రోజు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కార్మిక చట్టాల్లో కార్మికులకు కల్పించిన న్యాయమైన డిమాండ్ల కోసం నిరసన తెలియజేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని, కార్మికులు వారి కనీస వేతనాల కోసం నిరసన తెలియజేసినందుకు నలుగురు కార్మికులను అకారణంగా తొలగించడం సరైంది కాదని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.సౌధ యాజమాన్యం కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చోరువచూపాలని అలాకాకుండా నియంతల అణచివేయాలని చూస్తున్నారని,పోరాటాల పురిటిగడ్డ కొత్తగూడెం కు ఎక్కడి నుంచో వచ్చి కాంట్రాక్టులు దక్కించుకుని ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన వారిపై పెత్తనం చెలాయిస్తామంటే, వారి హక్కులను హరిస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఐదు శాతం కూడా లేని అగ్రవర్ణాల వారు మన ఓటు ద్వారా అధికారంలోకి వచ్చి,పలుకుబడి సంపాదించుకొని కాంట్రాక్టులు దక్కించుకుంటే 90 శాతం ఉన్న బహుజనులు ఇంకా హక్కుల కోసం పోరాడే పరిస్థితి ఉందంటే, మనం ఓటు వేసేటప్పుడు సరైన ఆలోచన లేకుండా అగ్రకులాలకు ఓట్లు వేసి అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోవడమే కారణమని,బహుజనులు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి వెళ్లి కాంట్రాక్టులు దక్కించుకుంటేనే మనం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉండదన్నారు.కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల,భవిష్యత్తులో కార్మికులు జరిపే పోరాటాలకు జేబీపీ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు.ఈకార్యక్రమంలో వాడపల్లి రమేష్, బాచి, జెట్టి మోహన్, మార్నల్ శీను, బూరుగు సతీష్, నాగయ్య, పి.ఎల్ సురేష్, ఎస్.కె.హైమద్ రఘు, కోటి, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



చెరుకూరి తోటలో ఘనంగా జరిగిన

మున్నూరుకాపుల వన సమారాధన మహోత్సవం





- ఈ మహోత్సవానికి పలువురు ప్రముఖులు
- హాజరై ఉత్తేజిత ప్రసంగాలు ..

ఖమ్మం/ నవంబర్ 15 (అక్షరం న్యూస్)

మున్నూరుకాపు సంఘం ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యాన గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడి తోటలో ఆదివారం ఏర్పాటు చేసిన వన సమారాధన మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై ఉత్తేజిత ప్రసంగాలు చేశారు.ప్రభుత్వ సలహాదారు వీ.హనుమంతరావు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి జోగు రామన్న,ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్,మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను,సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, కోశాధికారి కంచి సత్యనారాయణ, ప్రముఖులు ఆకుల రాజయ్య, ఎడవల్లి కృష్ణ,కొడిమ్యాల మధుసూదన్,మరిశెట్టి రాఘవయ్య,గాలి అనిల్ కుమార్,తూడి ప్రవీణ్ కుమార్,రౌతు కనకయ్య,ఎర్రా నాగేంద్ర బాబు, పగడాల మంజుల,వాసుదేవుల వెంకటనర్సయ్య, కాసా హనుమంతరావు తదితరులు ప్రసంగించారు.ఈ మహోత్సవానికి వద్దిరాజు కిషన్,రమేష్ హజారీ, ఆకుల రజిత్ కుమార్,ఊసా రఘు,కంచి సత్యనారాయణ,ఆవుల రామారావు,దిండిగల రాజేందర్,చెరుకూరి శేషగిరిరావు,బాపట్ల మురళి,వద్దిరాజు వెంకటేశ్వర్లు,భీమా శ్రీధర్, బండారు రుక్మేందర్,చందా గోపీ,రావి రాంబాబు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ వన సమారాధన మహోత్సవానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మున్నూరుకాపు కుల బాంధవులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.తెలంగాణలోని వివిధ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ నుంచి పలువురు ప్రముఖులు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి","జై బీసీ జైజై బీసీ"అనే నినాదాలు మిన్నంటాయి.

అభివృద్ధి.. సంక్షేమం జోడెడ్లుగా కాంగ్రెస్ పాలన..

- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు.. ప్రజా ప్రభుత్వ లక్ష్యం..
- గత పాలకులు పింఛన్లు, రేషన్ కార్డులను, పేదోడి గూటిని పట్టించుకోలేదు..
- కాళేశ్వరం పేరుతో.. కమీషన్ల పాలన చేసింది ..
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- తిరుమలాయపాలెం మండలంలో కొత్తగా 1,123 మందికి చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ..

ఖమ్మం/ నవంబర్ 15 (అక్షరం న్యూస్)

తిరుమలాయపాలెం: అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి కొత్తగా మంజూరైన 1,123 చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను కలెక్టర్ దివాకర్ టీఎస్, కాంగ్రెస్ నేతలతో కలిసి మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత పాలకులు పేదల సంక్షేమాన్ని విస్మరించారని, పింఛన్లు, రేషన్ కార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై క్వింటాకు రూ.500 బోనస్, కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. అర్హులైన పేదలకు చేయూత పింఛన్లు మంజూరు చేస్తూ అండగా నిలుస్తున్నామని తెలిపారు.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.40 వేల కోట్లు

మొదటి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, హైదరాబాద్‌లో పేదలకు మరో లక్ష ఇళ్లు కేటాయించామని మంత్రి వెల్లడించారు. ఈ నెలాఖరులోగా తుది బిల్లు మంజూరు చేస్తామని తెలిపారు. మొత్తం రూ.40 వేల కోట్లతో ఎనిమిది లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయనున్నామని, మూడో, నాలుగో విడతల్లోనూ అర్హులకు ఇళ్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.

పాలేరు నియోజకవర్గంలో అదనంగా 5,279 పింఛన్లు..

తిరుమలాయపాలెం మండలంలో ఇప్పటికే 9,024 మందికి నెలకు రూ.2.99 కోట్ల పింఛన్లు అందుతున్నాయని, తాజాగా మరో 1,123 మందికి రూ.38.76 లక్షల విలువైన పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 37,039 మందికి రూ.8.69 కోట్ల పింఛన్లు అందుతుండగా, తాజాగా మరో 5,279 మందికి రూ.1.43 కోట్ల పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీలో 968, కూసుమంచి మండలంలో 1,126, ఖమ్మం రూరల్ మండలంలో 882, నేలకొండపల్లి మండలంలో 1,175, తిరుమలాయపాలెం మండలంలో 1,123 మందికి కొత్తగా పింఛన్లు మంజూరైనట్లు వివరించారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రూ.26 కోట్లతో 100 పడకల ఆసుపత్రి, రూ.46 కోట్లతో ఐటీఐ కళాశాల నిర్మాణ పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గ్రామాల్లో సీసీ రహదారులు నిర్మించడంతోపాటు డొంకలు, మట్టి రహదారులను తారు రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య, విద్యా సదుపాయాలు కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు కొప్పుల అశోక్, ఆత్మ కమిటీ పాలేరు నియోజకవర్గ చైర్మన్ చావా శివరామకృష్ణ, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శీతాకాలంలో అధికమయ్యే వాయు కాలుష్యం.. ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త పడాల్సిందే..

ఢిల్లీలో శీతాకాలంలో పెరిగే వాయు కాలుష్యం కళ్లలో మంట, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులకే పరిమితం కాదు. గాలిలోని సూక్ష్మ కాలుష్య కణాలు ఊపిరితిత్తుల్లోకి లోతుగా చేరి వాపును కలిగించడంతోపాటు గుండెపైనా ప్రభావం చూపుతాయి. కాలుష్య గాలిని సిగరెట్ పొగతో పోల్చినప్పటికీ, 15 రోజుల కాలుష్య ప్రభావాన్ని నిర్దిష్ట సంఖ్యలో సిగరెట్లు తాగడంతో సమానంగా లెక్కించడానికి శాస్త్రీయ ఆధారాలు లేవు. పీఎం 2.5, పీఎం 10 కణాలు, నైట్రోజన్ డయాక్సైడ్, ఓజోన్ వంటి కాలుష్య పదార్థాలు శ్వాసకోశాన్ని దెబ్బతీస్తాయి. వాహనాల పొగ, పరిశ్రమలు, నిర్మాణ దుమ్ము, చెత్తను కాల్చడం వంటివి కాలుష్యానికి ప్రధాన కారణాలు. శీతాకాలంలో వాతావరణ పరిస్థితుల వల్ల ఇవి భూమికి దగ్గరగా పేరుకుపోతాయి. కాలుష్య ప్రభావం వ్యక్తి ఆరోగ్యం, వయస్సు, ఇప్పటికే ఉన్న వ్యాధులు, కాలుష్యానికి గురయ్యే సమయంపై ఆధారపడి ఉంటుంది.

అధిక కాలుష్యానికి గురైతే కనిపించే లక్షణాలు..

మొదటి మూడు రోజుల్లో కళ్లలో ఎర్రదనం, దురద, నీరు కారడం, తుమ్ములు, గొంతునొప్పి, దగ్గు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. నాలుగు నుంచి ఏడు రోజుల పాటు కాలుష్యానికి గురైతే దగ్గు, పిల్లికూతలు, ఛాతీలో అసౌకర్యం, ఆయాసం పెరుగుతుంది. ఉబ్బసం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారిలో సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. ఢిల్లీలోని ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనంలో స్వల్పకాలిక కాలుష్య ప్రభావానికి, తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో అత్యవసర విభాగానికి వచ్చే సందర్భాలకు మధ్య సంబంధం ఉన్నట్లు గుర్తించారు. 8 నుంచి 15 రోజుల పాటు కాలుష్యానికి గురైతే శ్వాసకోశంలో వాపు కొనసాగుతుంది. సూక్ష్మ కణాలు రక్తనాళాలు, గుండె పనితీరుపైనా ప్రభావం చూపి గుండెపోటు, పక్షవాతం ప్రమాదాన్ని పెంచుతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.



వీరికి ప్రమాదం ఎక్కువ..

పిల్లలు, వృద్ధులు, ఉబ్బసం లేదా సీఓపీడీ ఉన్నవారు, గుండె జబ్బులతో బాధపడేవారు, గర్భిణులు కాలుష్య ప్రభావానికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంటుంది. పిల్లల్లో ఊపిరితిత్తులు ఇంకా అభివృద్ధి చెందుతుండడం, వృద్ధుల్లో ఇతర ఆరోగ్య సమస్యలు ఉండడం ఇందుకు కారణాలు. అయితే 15 రోజుల కాలుష్య ప్రభావం వల్ల ప్రతి ఒక్కరికీ శాశ్వత ఊపిరితిత్తుల నష్టం జరుగుతుందని చెప్పలేం. కొందరిలో కొన్ని గంటల్లోనే లక్షణాలు కనిపిస్తే, మరికొందరిలో వెంటనే మార్పులు కనిపించవు. లక్షణాలు లేకపోవడం వల్ల కాలుష్యం హానికరం కాదని భావించకూడదు.

కిరణ్ అబ్బవరం 'రియాలిటీ'పై హైప్ పెంచేస్తున్న సాంగ్స్

హిట్టు ఫ్లాపులతో సంబంధం లేకుండా కంటెంట్‌ను నమ్మి సినిమా చేసే యాక్టర్లలో ఒకరు కిరణ్ అబ్బవరం (ఖఅతీఖఅ ూఎఖఒఖుతీఖఎ) . ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న తాజా సినిమా రియాలిటీ (=ఖుశ్రీతీఖఎ). సినిమా హిట్టవ్వాలంటే మ్యూజిక్ కూడా చాలా ముఖ్యమని తెలిసిందే. పాటలు బ్లాక్ బస్టర్ అయ్యాయంటే సినిమా దాదాపు హిట్టయినట్టేనని చెప్పొచ్చు. ఇప్పుడు రియాలిటీ మూవీ కూడా ఇదే లైన్‌లో వెళ్తూ టాక్ ఆఫ్ ది టాలీవుడ్‌గా నిలుస్తోంది.

ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన భజ గోవిందం పాట తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా మార్మోగిపోతూ ట్రెండింగ్‌లో నిలుస్తూ.. సినిమాకు సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. మరో సాంగ్ =ఔ్ఘబబ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. మిడిల్ క్లాస్ ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాపై రెండు పాటలు క్యూరియాసిటీ అమాంతం పెంచేస్తున్నాయి. ఈ మూవీ డిసెంబర్ 25న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇక భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన మూడో పాట రఘుకుల తిలక రా రా కూడా అందరినీ ఇంప్రెస్ చేయడం పక్కా అని



మూవీ లవర్స్ చర్చించుకుంటున్నారు. కొన్నాళ్లుగా మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న కిరణ్ అబ్బవరానికి రియాలిటీ ఎలాంటి సక్సెస్ అందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

కిరణ్ అబ్బవరం రైటర్ కమ్ డైరెక్టర్‌గా వస్తోన్న ఈ చిత్రంలో దేవికా భట్ మీరోయిన్‌గా నటిస్తోంది. శరత్ కుమార్, సాయి కుమార్, రోహిని, అన్నపూర్ణమ్మ, సుదర్శన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జోయ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో సుధాకర్ చాగంటి తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సురేశ్ యెర్ర కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.

ప్రశాంత్ నీల్ హార్రర్ థ్రిల్లర్ '418'ను థియేటర్లలో మిస్సయ్యారా..?

418 । టాలీవుడ్ టాప్ బ్యానర్లలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం 418 . హార్రర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో పతంగ్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఇంటర్నెట్, సోషల్ మీడియా పర్సనాలిటీ ప్రీతి పగడాల లీడ్ రోల్‌లో నటించగా.. చరణ్ లక్కరాజు, సూర్య రాజ్ కీలక పాత్రలు పోషించారు.

ప్రశాంత్ నీల్ సమర్పణలో తెరకెక్కిన ఈ మూవీని కీర్తన్ నాదగౌడ డైరెక్ట్ చేశారు. అక్టోబర్ 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలై ఈ చిత్రానికి మిక్స్‌డ్ రివ్యూస్ రాబట్టుకుంది. అయితే థియేటర్లలో ఈ సినిమాను మిస్సయిన వారి కోసం ఆసక్తికర అప్‌డేట్ వచ్చేసింది. 418 ఇక ఓటీటీలోనూ సందడి చేయనుంది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో నవంబర్ 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది.ఈ మూవీ పలు ప్రధాన భారతీయ భాషల్లో అందుబాటులో ఉండనుంది.



మరి ఓటీటీలో ఈ చిత్రానికి ఎలాంటి స్పందన వస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రం సూర్య రాజ్, శషాంక్ పాటిల్, రమేశ్ ఇందిర ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. దినేశ్ దినకరన్, సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన ఈ చిత్రానికి వెంకీ జీజీ మ్యూజిక్ కంపోజర్‌గా వ్యవహరించాడు.

మమ్ముట్టిపై నా అభిప్రాయం పూర్తిగా మారిపోయింది.. మెగాస్టార్‌పై ధనుష్ ప్రశంసలు!

సినీ రంగంలో ప్రయాణం ఎన్నో విచిత్రమైన అనుభవాలను పంచుతుంది. ముఖ్యంగా దిగ్గజ నటులను మొదటిసారి కలిసినప్పుడు కొందరి ప్రవర్తనను సరిగ్గా అంచనా వేయలేక కొన్ని అపార్థాలు ఏర్పడుతుంటాయి. అయితే, వారితో ఎక్కువ కాలం పనిచేసే అవకాశం వచ్చినప్పుడు ఆ తొందరపాటు అభిప్రాయాలు పూర్తిగా తలకిందులవుతుంటాయి. సరిగ్గా ఇలాంటి ఓ ఆసక్తికరమైన అనుభవాన్ని ప్రముఖ కోలీవుడ్ నటుడు ధనుష్ తాజాగా పంచుకున్నారు. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టిని తాను మొదట్లో ఎలా భావించానో, ఇప్పుడు ఆయనపై తన అభిప్రాయం ఎంతగా మారిందో వెల్లడించారు.ధనుష్, మమ్ముట్టి గతంలో 2013లో విడుదలైన మలయాళ చిత్రం 'కమ్మత్ అండ్ కమ్మత్'లో తొలిసారి కలిసి నటించారు. ఈ సినిమా ద్వారానే ధనుష్ మలయాళ చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చారు. అయితే, ఆ చిత్రంలో ఆయనది కేవలం అతిథి పాత్ర మాత్రమే కావడంతో.. మమ్ముట్టితో కలిసి పనిచేసే అవకాశం కేవలం రెండే రెండు రోజులు మాత్రమే దక్కింది. ఆ కొద్దిపాటి పరిచయం వల్ల మమ్ముట్టి ప్రవర్తన తనకు కాస్త రూడ్‌గా, గంభీరంగా అనిపించిందని ధనుష్ గుర్తుచేసుకున్నారు. అప్పట్లో ఆయన వ్యక్తిత్వంపై తన మనసులో ఒక చిన్న అపార్థం అలాగే ఉండిపోయిందని తెలిపారు. అయితే, దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక సినిమా 'ఓం' కోసం ఈ ఇద్దరూ తాజాగా మరోసారి జతకట్టారు. ఈ ప్రాజెక్ట్ కారణంగా మమ్ముట్టితో ఎక్కువ సమయం గడిపే అవకాశం ధనుష్‌కు లభించింది. సెట్స్‌లో కేవలం మూడు రోజులు కలిసి పనిచేసిన అనుభవంతో మమ్ముట్టిపై తనకు గతంలో ఉన్న అభిప్రాయం పూర్తిగా మారిపోయిందని ధనుష్ ఆశ్చర్యంతో చెప్పారు.ఈ సందర్భంగా ధనుష్ మాట్లాడుతూ.. "ఈ సినిమా షూటింగ్ కోసం మళ్లీ ఆయనను కలిశాను. మూడు రోజుల పాటు



ఆయనతో కలిసి పనిచేసిన తర్వాతే మమ్ముట్టి ఎంత మంచివాడో నాకు అర్థమైంది. ఆయన బయటికి కనిపించేలా కఠినంగా ఉండరు. నిజానికి ఆయన చాలా ఆప్యాయంగా, ఎంతో వినయంగా, నిరాడంబరంగా ఉంటారు. ఎదుటివారికి సహాయం చేయాలనే మంచి మనస్తత్వం ఆయనది. షూటింగ్ సెట్‌లో అందరితోనూ ఎంతో సరదాగా ఉంటారు. మమ్ముట్టి సర్ అంటేనే అసలైన 'థగ్ లైఫ్" అంటూ ఆయన్ని ఆకాశానికెత్తారు. అంతేకాదు, మమ్ముట్టి వ్యక్తిత్వాన్ని మరింత లోతుగా తెలుసుకోవడానికి ఆయన ఇచ్చిన పలు ఇంటర్వ్యూలను కూడా తాను చూశానని ధనుష్ వెల్లడించారు. ఇక ఈ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న 'ఓం' సినిమా నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ దిగ్గజ నటులద్దరూ కలిసి తెరపై ఎలాంటి మాయ చేయబోతున్నారనే దానిపై సినీ వర్గాల్లో మరియు ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఇది మా నాన్నకు నచ్చిన సినిమా

'దుల్కర్ ఫ్యాన్స్‌కీ, నా ఫ్యాన్స్‌కీ హాయ్ హాయ్.. నటుడిగా దుల్కర్‌ది వైవిధ్యమైన ప్రయాణం. భాషలకు అతీతంగా అభిమానులను సంపాదించుకున్నారాయన. మెగాస్టార్ మమ్ముట్టి తనయుడైనా డౌన్‌టు ఎర్త్‌గానే ఉంటారు దుల్కర్. ప్యాషన్‌తో కథలను ఎంచుకుంటారు. నిర్మాతగా కూడా సక్సెస్ అయ్యారు. కచ్చితంగా ఈ సినిమాలో కూడా ఆయన పాత్ర గొప్పగానే ఉంటుందని నా నమ్మకం. సాత్వికకు ఈ సినిమా అద్భుతమైన లాంచింగ్. పవన్ సాధినేని వెరీ టాలెంటెడ్ డైరెక్టర్. అద్భుతంగా తీసుంటాడు. మా నాన్న అరవింద్‌గారికి ఈ సినిమా బాగా నచ్చింది. గీతాఆర్ట్స్, వైజయంతీ మూవీస్ కలిసి తీసిన ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుంది' అని అతిథిగా విచ్చేసిన అగ్ర హీరో అల్లు అర్జున్ నమ్మకం వెలిబుచ్చారు.

దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్ర పోషించిన ఎమోషనల్ ఎంటర్‌టైనర్ 'ఆకాశంలో ఒక తార'. సాత్విక వీరవల్లి కథానాయిక. పవన్ సాధినేని దర్శకుడు. అల్లు అరవింద్, స్వప్నదత్, సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మాతలు. ఈనెల 20న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అల్లు అర్జున్ మాట్లాడారు. చిత్ర కథానాయకుడు దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ "సీతారామం' తర్వాత విన్న కథ ఇది. ఈ కథ విన్నప్పుడు నా కెరీర్‌లోనే స్పెషల్ మూవీ అనిపించింది. ఇందులో నా పాత్ర కొత్తగా ఉంటుంది.



అద్భుతమైన టీమ్ ఈ సినిమాకు పనిచేసింది. పవన్ సాధినేని క్లారిటీతో సినిమా తీశాడు. ఈ సినిమాతో సాత్విక స్టార్ కాబోతున్నారు. ఈ వేడుకకు అతిథిగా విచ్చేసిన మిత్రుడు అల్లు అర్జున్‌కు ధన్యవాదాలు' అన్నారు. '2020లో ఈ కథ రాశాను. రాస్తున్నప్పుడే ఎమోషనల్‌గా అనిపించింది. నాతోపాటు టీమ్ అంతా ఈ కథను నమ్మారు. ఆ నమ్మకంతోనే ప్రాణం పెట్టి పనిచేశారు. 13ఏళ్ల నా కెరీర్‌కి సంబంధించిన అలసట ప్రేమగా మారితే.. అదే 'ఆకాశంలో ఒక తార" అని దర్శకుడు పవన్ సాధినేని చెప్పారు. ఇంకా చిత్రబృందమంతా మాట్లాడారు.

అమేజింగ్‌గా 'ది మేజ్'

హీరో శ్రీరామ్ నటిస్తున్న సైకలాజికల్ థ్రిల్లర్ 'ది మేజ్'. ప్రియాంక, హ్రితిక శ్రీనివాస్, కమల్ కామరాజు కీలకపాత్రధారులు. డాక్టర్ రవికిరణ్ గడలాయ్ దర్శకుడు. డాక్టర్ ఉదయ్ కె.రెడ్డి పాల్వాయి, డాక్టర్ కేఎస్ఆర్, డాక్టర్ భరత్‌రెడ్డి గోపు, డాక్టర్ అనిరుధ్‌రెడ్డి సోమ నిర్మాతలు. త్వరలోనే సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ప్రముఖ దర్శక,నిర్మాత మధుర శ్రీధర్‌రెడ్డి, డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. హీరో శ్రీరామ్ మాట్లాడుతూ 'ఇటీవల కాలంలో నేను చేసిన క్వాలిటీ సినిమా ఇది. కథ విన్నప్పుడు టెక్నికల్‌గా చెప్పినట్టు తీయడం కష్టం అనిపించింది. దాంతో ఓ డెమో షూట్ చేసి చూపించారు. నేను నిజంగా షాక్. ఇండస్ట్రీలో కొన్నాళ్లపాటు కొనసాగేంత మంచి దర్శకుడు రవికిరణ్ అనిపించింది. ఈ సినిమా కచ్చితంగా విజయం సాధిస్తుంది' అని తెలిపారు. ఇంకా చిత్రబృందమంతా మాట్లాడారు.



బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ రిపీట్?



ఎన్టీఆర్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో కల్యాణ్‌రామ్ సినిమా నిర్మిస్తున్నట్టు శనివారం అధికారికంగా బయటకొచ్చిన వార్త నందమూరి అభిమానుల్లో ఫుల్ జోష్‌ని నింపింది. ఆ జోష్‌ని రెట్టింపు చేస్తూ ఆ వెంటనే మరో వార్త కూడా ఫిల్మ్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నది. ఆ వివరాల్లోకెళ్తే.. అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'నేలకొండ భగవంత్‌కేసరి' చిత్రం ఏ స్థాయి విజయాన్ని అందుకుందో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. రివార్డులతోపాటు అవార్డులను కూడా ఆ సినిమా సొంతం చేసుకున్నది. త్వరలో మళ్లీ ఈ కాంబినేషన్ రిపీట్ కానున్నదని, అగ్ర నిర్మాత దిల్ రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మించనున్నారని, 2028 సంక్రాంతి కానుకగా సినిమా విడుదల కానున్నదనేది ఈ వార్త సారాంశం. ప్రస్తుతం అనిల్ రావిపూడి 'జనవరి 12 విడుదల' చిత్రం పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా తర్వాత ఆయన ఎన్టీఆర్‌తో సినిమా చేస్తారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడింది. మరి ఎన్టీఆర్ సినిమాను అనిల్ ఎప్పుడు పూర్తి చేస్తారు?.. బాలకృష్ణ సినిమాను ఎప్పుడు మొదలుపెడతారు?.. అసలు ఈ సినిమాలకు సంబంధించిన కథలు ఆయన దగ్గర సిద్ధంగా ఉన్నాయా? బాలయ్య సినిమాకు సంబంధించిన వార్తలో నిజమెంత? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

డబ్బింగ్ పనుల్లో జార్జి క్రిష్



శర్వానంద్ కథానాయకుడిగా శ్రీను వైట్ల దర్శకత్వంలో 'జార్జ్ క్రిష్' పేరుతో ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రూపొందుతున్న విషయం తెలిసిందే. మానస వారణాసి కథానాయిక. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రంలో క్రిస్టియన్ జార్జ్‌గా, హిందువు క్రిష్‌గా రెండు విభిన్న మతాలకు చెందిన పాత్రల్లో శర్వానంద్ కనిపించనున్నట్టు ప్రచార చిత్రాల ద్వారా ఇప్పటికే మేకర్స్ తెలియజేశారు.

తాజాగా ఈ సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు మొదలయ్యాయి. హీరోయిన్ మానస వారణాసి తన పాత్రకు స్వయంగా డబ్బింగ్ చెబుతున్నది. దీనికి సంబంధించిన వీడియోను మేకర్స్ విడుదల చేశారు. దర్శకుడు శ్రీను వైట్ల ఈ వీడియోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానున్న ఈ చిత్రానికి రచన: నందు సవిరిగాన, గోపీమోహన్, కెమెరా: కేవీ గుహన్, సంగీతం: అనూప్ రూబెన్స్, సహనిర్మాత: అజయ్ సుంకర.

హోంబలే ఫిలిమ్స్ నయా ప్రాజెక్ట్.. సూర్య రోల్ ఏంటో తెలిసిపోయింది.. !



తెలుగు, తమిళ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న యాక్టర్లలో ఒకడు సూర్య. ఇటీవలే సీన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సూర్య మంచి హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఇదిలా ఉంటే ఇప్పుడు సూర్య కొత్త ప్రాజెక్టుకు సంబంధించిన ఆసక్తికర వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. సూర్య 48గా రాబోతున్న కొత్త సినిమా అప్‌డేట్ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. (మరో వర్కింగ్ టైటిల్)గా రాబోతున్న ఈ సినిమాకు జై భీమ్ డైరెక్టర్ టీజే జ్ఞానవేళ్ మరోసారి దర్శకత్వం వహిస్తున్నాడు. సూర్య-టీజే జ్ఞానవేళ్ కాంబోలో వచ్చిన జై భీమ్ బ్లాక్ బస్టర్‌గా నిలిచిందని తెలిసిందే. ఈ ఇద్దరూ మరో సినిమా చేస్తుండటంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.ఇదిలా ఉంటే ఇందులో సూర్య ఎలాంటి పాత్రలో కనిపిస్తాడనే దానికి సంబంధించిన కీ న్యూస్ ఒకటి బయటకు వచ్చింది. తాజా టాక్ ప్రకారం ఇందులో డాక్టర్‌గా కనిపించనున్నాడట సూర్య. సామాన్య ప్రజలకు ఆరోగ్యసేవలను అందుబాటులోకి తీసుకొచ్చి డాక్టర్ జీవిత కథ నేపథ్యంలో సినిమా స్టోరీ ఉండనుందని టాక్ నడుస్తోంది. సామాజిక కోణాన్ని ఆవిష్కరిస్తూ.. ఆసక్తికర పాత్రతో ఈ ప్రాజెక్ట్ ఉండబోతుందన్న వార్త సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. లీడింగ్ బ్యానర్ హోంబలే ఫిలిమ్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీ నుంచి రాబోయే రోజుల్లో ఎలాంటి కొత్త అప్‌డేట్స్ వస్తాయనేది చూడాలి.

భారత్‌లో వన్డే ప్రపంచకప్

బాలి: ఇప్పటికే పలుమార్లు ఐసీసీ మేజర్ టోర్నీలకు ఆతిథ్యమిచ్చిన భారత్.. రాబోయే నాలుగేండ్లలో మరో రెండు ప్రధాన టోర్నీలను నిర్వహించనుంది. 2029లో చాంపియన్స్ ట్రోఫీతో పాటు 2031 వన్డే ప్రపంచకప్‌నకూ భారత్ ఆతిథ్యమివ్వనుంది. చాంపియన్స్ ట్రోఫీని సోలోగా నిర్వహించనున్న భారత్.. వన్డే వరల్డ్‌కప్‌నకు బంగ్లాదేశ్‌తో పాటు కలిసి ఆతిథ్యమివ్వనుంది. ఈ మేరకు బాలీలో జరిగిన ఐసీసీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మీటింగ్‌లో 2035 వరకు మెన్స్ క్రికెట్‌లో జరుగనున్న ప్రధాన టోర్నమెంట్ల విండోలను ఖరారు చేసి ఆమోదించారు. 2028 టీ20 ప్రపంచకప్‌నకు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో నిర్వహించనుండగా 2030లో ఇంగ్లండ్, ఐర్లాండ్, స్కాట్లాండ్‌లో టోర్నీ జరుగుతుంది. 2032, 2034కు గాను ఇంకా వేదికలు ఖరారు కాలేదు. ఇక వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్స్ (డబ్ల్యూటీసీ)లో తర్వాతి రెండు ఎడిషన్లతో పాటు 2035 వన్డే వరల్డ్ కప్‌నకు ఇంకా వేదికను ఖాయం చేయలేదు.



సైక్లింగ్‌ను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం

రెండు వేల మందికి పైగా సైక్లిస్టులు ఉత్సాహంగా పాల్గొనగా విజేతలకు రూ. 33.60 లక్షల ప్రైజ్‌మనీని అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ క్రీడలు, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు సైక్లింగ్ పోటీలకు ప్రజలను ప్రోత్సహించడం ఈ పోటీల ముఖ్యోద్దేశమన్నారు.



శంకర్‌పల్లి రూరల్,నవంబర్15: సైక్లింగ్‌ను ప్రజలందరికీ చేరువచేయడానికి హెచ్‌సీఎస్ సైక్లోథాన్ మంచి వేదికని హెచ్‌సీఎల్ బ్రాండ్ మార్కెటింగ్ విభాగాధిపతి నిఖిల్ సోని అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మిర్జాగూడ గ్రామం, ఇంద్రారెడ్డి నగర్‌లో సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో సుమారు

కివీస్‌పై భారత్ సంచలన విజయం..

ఏడేళ్ల రికార్డు బద్దలు!



న్యూజిలాండ్ గడ్డపై టీమిండియా చరిత్ర సృష్టించింది. ఐదో వన్డేలో ఆతిథ్య న్యూజిలాండ్‌ను 22 పరుగుల తేడాతో ఓడించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్‌లో తడబడినప్పటికీ.. బౌలింగ్‌లో అద్భుతంగా పుంజుకున్న భారత జట్టు 209 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కివీస్ అందుకోకుండా అడ్డుకుంది. భారత బౌలర్ల సమష్టి ప్రదర్శనతో న్యూజిలాండ్‌ను 48.1 ఓవర్లలో 187 పరుగులకే ఆలౌట్ చేసింది . ఈ విజయంతో సొంతగడ్డపై వరుసగా ఏడు సంవత్సరాలుగా కొనసాగుతున్న న్యూజిలాండ్ ద్వైపాక్షిక వన్డే సిరీస్ విజయాల పరంపరకు భారత్ తెరదించింది.

209 పరుగులకే భారత్ ఆలౌట్

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. ఓపెనర్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తొలి ఎనిమిది ఓవర్లలోనే మాథ్యూ ఫిషర్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరారు. దీంతో భారత జట్టు ఒత్తిడిలో పడింది. ఆ తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా షార్ట్ బాల్‌ను ఎదుర్కోవడంలో ఇబ్బంది పడి వికెట్ సమర్పించుకున్నాడు. టాప్ ఆర్డర్ వైఫల్యంతో భారత్ భారీ స్కోరు సాధించే అవకాశాన్ని కోల్పోయింది.

ఈ పరిస్థితుల్లో ఇషాన్ కిషన్, అక్షర్ పటేల్ బాధ్యతాయుతంగా ఆడారు. వికెట్లు పడుతున్నా క్రీజులో నిలదొక్కుకుని పరుగులు రాబట్టారు. ఇద్దరూ 46 పరుగుల చొప్పున సాధించి భారత ఇన్నింగ్స్‌కు కీలకంగా నిలిచారు. అయితే వీరిద్దరూ అర్ధశతకాలకు నాలుగు పరుగుల దూరంలోనే వెనుదిరగడం భారత్‌కు నిరాశ కలిగించింది. ముఖ్యంగా ఇషాన్ కిషన్ కీలక సమయంలో జాకబ్ డఫీ బౌలింగ్‌లో మాథ్యూ ఫిషర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.మిడిలార్డర్ సైతం విఫలమైనప్పటికీ చివర్లో మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్ విలువైన పరుగులు జోడించారు. అర్ష్‌దీప్ కేవలం నాలుగు బంతుల్లోనే రెండు సిక్సర్లు సహా 14 పరుగులు చేశాడు. సిరాజ్ కూడా కీలక బౌండరీలు, సిక్సర్‌తో అలరించాడు. వీరిద్దరి పోరాటంతో భారత్ స్కోరు 200 పరుగుల మార్కును దాటింది.చివరకు 42.1 ఓవర్లలో 209 పరుగులకు భారత ఇన్నింగ్స్ ముగిసింది.న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్ 3 వికెట్లు, జాకబ్ డఫీ 3 వికెట్లు పడగొట్టారు. మాథ్యూ ఫిషర్ రెండు వికెట్లతో భారత టాప్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. దీంతో 50 ఓవర్లకు ముందే భారత్ ఆలౌటైంది.

కివీస్‌కు ఆదిలోనే షాక్‌లు

210 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు భారత పేసర్లు ఆరంభంలోనే షాకిచ్చారు. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో నిక్ కెల్లీ 24 పరుగుల వద్ద బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత ఫిన్ అలెన్‌ను మహమ్మద్ సిరాజ్ అద్భుతమైన బంతితో బౌల్డ్ చేశాడు. షార్ట్ లెంగ్త్‌లో వచ్చిన బంతిని ఆడే ప్రయత్నంలో అలెన్ బ్యాట్‌కు, ప్యాడ్‌కు మధ్య నుంచి వెళ్లి ఆఫ్ స్టంప్‌ను ఎగరగొట్టింది.మరోవైపు భారత ఫీల్డింగ్‌లో కొన్ని తప్పిదాలు కనిపించాయి. విరాట్ కోహ్లీ స్లిప్‌లో డీన్ ఫాక్స్‌క్రాఫ్ట్ ఇచ్చిన క్యాచ్‌ను వదిలేశాడు. యశ్ ఠాకూర్ కూడా మైఖేల్ బ్రేస్‌వెల్ ఇచ్చిన అవకాశాన్ని అందుకోలేకపోయాడు. దీంతో న్యూజిలాండ్‌కు కొంత ఊరట లభించింది. 83 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్‌ను డీన్ ఫాక్స్‌క్రాఫ్ట్, మైఖేల్ బ్రేస్‌వెల్ ఆదుకునే ప్రయత్నం చేశారు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పుతూ స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. ఫాక్స్‌క్రాఫ్ట్ 42 బంతుల్లో 31 పరుగులు చేయగా.. బ్రేస్‌వెల్ 33 బంతుల్లో 19 పరుగులు సాధించాడు. అయితే ఈ భాగస్వామ్యాన్ని ఔకిబ్ నబీ విడదీశాడు. బ్రేస్‌వెల్ ఇచ్చిన క్యాచ్‌ను నామన్ ధీర్ అందుకోవడంతో న్యూజిలాండ్ ఐదో వికెట్ కోల్పోయింది. ఆ తర్వాతి ఓవర్లోనే యశ్ ఠాకూర్ తన అరంగేట్ర వన్డేలో తొలి వికెట్ సాధించాడు. ఫాక్స్‌క్రాఫ్ట్‌ను బౌల్డ్ చేసి భారత శిబిరంలో ఆనందం నింపాడు. దీంతో కివీస్ 119 పరుగుల వద్ద ఐదు వికెట్లు కోల్పోయింది.ఆ తర్వాత కెప్టెన్ మిచెల్ సాంట్నర్, క్రిస్టియన్ క్లార్క్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టేందుకు ప్రయత్నించారు. సాంట్నర్ 31 బంతుల్లో 24 పరుగులు చేశాడు. ఇందులో రెండు సిక్సర్లు ఉన్నాయి. అయితే నామన్ ధీర్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించి అర్ష్‌దీప్ సింగ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఈ వికెట్ మ్యాచ్‌లో కీలక మలుపుగా మారింది. మరోవైపు క్రిస్టియన్ క్లార్క్ 35 బంతుల్లో 16 పరుగులు చేసి పోరాడాడు. కానీ అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో ఇషాన్ కిషన్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో న్యూజిలాండ్ విజయానికి దూరమైంది.చివరి ఓవర్లలో కివీస్ టెయిలెండర్లు బ్లెయిర్ టిక్నర్, జాకబ్ డఫీ కొంత పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో డఫీ క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. చివరకు 48.1వ ఓవర్‌లో టిక్నర్ భారీ షాట్‌కు ప్రయత్నించగా బంతి బ్యాట్‌కు తగల్లేదు. క్రీజు వదిలి ముందుకొచ్చిన అతడిని వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ స్టంపౌట్ చేశాడు. దీంతో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 187 పరుగుల వద్ద ముగిసింది. భారత్ 22 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 30 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్ 50 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశాడు. అక్షర్ పటేల్, యశ్ ఠాకూర్, ఔకిబ్ నబీ, నామన్ ధీర్ తలో వికెట్ సాధించారు.



న్యూజిలాండ్ ఏడేళ్ల రికార్డు బద్దలు

ఈ విజయంతో న్యూజిలాండ్ సొంతగడ్డపై వరుసగా 11 ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లలో కొనసాగిన విజయాల పరంపరకు భారత్ బ్రేక్ వేసింది. 2019లో చివరిసారిగా భారత్ చేతిలోనే న్యూజిలాండ్ స్వదేశంలో వన్డే సిరీస్ కోల్పోయింది. ఏడేళ్ల తర్వాత మళ్లీ అదే ప్రత్యర్థి చేతిలో ఓటమి ఎదురైంది. భారత బ్యాటింగ్‌లో లోపాలు స్పష్టంగా కనిపించినప్పటికీ, బౌలింగ్ విభాగం వాటిని కప్పిపుచ్చుతూ జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించింది.

జపాన్ ఓపెన్ చాంప్ లక్ష్యసేన్

వరుసగా రెండో బీడబ్ల్యూఎఫ్ 500 టైటిల్ సొంతం

ఈ టోర్నీ గెలిచిన తొలి భారత షట్లర్‌గా రికార్డు



కుమమొటొ: భారత స్టార్ షట్లర్ లక్ష్యసేన్ జపాన్ ఓపెన్‌లో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఇటీవలే ముగిసిన హైలో ఓపెన్‌ను నెగ్గిన సేన్.. తాజాగా వరుసగా రెండో బీడబ్ల్యూఎఫ్ 500 టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఆదివారం జరిగిన మెన్స్ సింగిల్స్ ఫైనల్స్‌లో లక్ష్య.. 13-21, 21-18, 21-14తో లోకల్ ఫేవరేట్ కొకి వతనబె (జపాన్)ను చిత్తుచేసి ఈ టోర్నీ గెలిచిన తొలి భారత షట్లర్‌గా కొత్త చరిత్ర సృష్టించాడు. 64 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో తొలి గేమ్ ఓడినప్పటికీ సంయమనం కోల్పోకుండా ఆడిన లక్ష్య.. ఈ విజయంతో ఏడాది చివర్లో జరిగే బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌కు అర్హత సాధించే అవకాశాన్ని మరింత మెరుగుపరుచుకున్నాడు.తొలి గేమ్‌లో వతనబె ఆధిపత్యం ప్రదర్శించగా లక్ష్య ఏకాగ్రత కోల్పోలేదు. ఆ తర్వాత పుంజుకున్న అతడు.. నువ్వానేనా అన్నట్టుగా సాగిన రెండో గేమ్‌ను 5-0 ఆధిక్యంతో ఆరంభించాడు. త్వరత్వరగా పాయింట్లు సాధించిన అతడు 15-10తో లీడ్‌లోకి వెళ్లినా వతనబె పోరాడాడు. లక్ష్య ఆధిక్యాన్ని 19-10 నుంచి 17-10కి తగ్గించాడు. కానీ భారత షట్లర్ వరుసగా 3 పాయింట్లు సాధించి ఆటను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లాడు. ఆఖరి గేమ్‌లో 2-1తో లీడ్ సాధించిన లక్ష్య.. తనదైన ట్రేడ్‌మార్క్ స్మాష్‌లతో దూకుడు పెంచి ప్రత్యర్థిపై ఎదురుదాడికి దిగి ఆధిక్యాన్ని 16-7కు పెంచుకున్నాడు. వతనబె పుంజుకునేందుకు అవకాశం ఇవ్వకుండా క్రాస్‌కోర్ట్ విన్నర్‌తో రెండో గేమ్‌ను, ఆటనూ విజయంతో ముగించాడు.

చాంపియన్లుగా రంగారెడ్డి, మెదక్


ముగిసిన రాష్ట్రస్థాయి బాసెట్‌బాల్ పోటీలు





కొత్తపల్లి, నవంబర్ 15: తెలంగాణ రాష్ట్రస్థాయి 70వ ఎస్జీఎఫ్ అండర్-17 బాల బాలికల బాసెట్‌బాల్ పోటీల చాంపియన్లుగా బాలుర విభాగంలో రంగారెడ్డి, బాలికల విభాగంలో మెదక్ జిల్లాల జట్లు నిలిచాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలలో మూడు రోజులుగా జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలు ఆదివారం ముగియగా, రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి 10 బాలుర 10 బాలికల జట్లు పాల్గొన్నాయి. బాలుర విభాగంలో హైదరాబాద్ ద్వితీయ, నిజామాబాద్ తృతీయ స్థానాన్ని సాధించాయి. అలాగే బాలికల విభాగంలో నిజామాబాద్‌కు రెండో స్థానం దక్కగా, హైదరాబాద్ థర్డ్ ప్లేస్‌లో నిలిచింది.

ఫైనల్స్‌కు ఆండ్రీవా



యూఎస్ఏ: టెన్నిస్ లో సీజన్ ఎండింగ్ టోర్నీ అయిన డబ్ల్యూటీఏ ఫైనల్స్ లో రష్యా యువ సంచలనం మిరా ఆండ్రీవా జోరు కొనసాగుతోంది. మహిళల సింగిల్స్ సెమీఫైనల్స్‌లో 19 ఏండ్ల ఆండ్రీవా.. 6-3, 6-4తో జెస్సికా పెగులా (అమెరికా)ను ఓడించి తన కెరీర్‌లో తొలిసారి డబ్ల్యూటీఏ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. టైటిల్ పోరులో ఆమె స్విటోలిన (ఉక్రెయిన్)తో తలపడనుంది. 2004లో రష్యాకే చెందిన మారియా షరపోవా (17 ఏండ్లకు) తర్వాత ఈ టోర్నీ ఫైనల్స్ చేరిన తొలి టీనేజర్‌గా ఆండ్రీవా రికార్డులకెక్కింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609